ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 20, మార్చి 2023 16 పేజీలు


## భద్రాద్రిలో కన్నులపండువగా

# పుష్కర తీర్థ జలాల శోభా యాత్ర



16లో...

# నకిలీలకు.. నాయకుడెవరు?




- నకిలీ ధృవపత్రాలతో వేల కొద్దీ రిజిస్ట్రేషన్‌లు
- పాపాల వెనుక ప్రముఖ రియల్టర్ పాత్ర
- కలెక్టర్ ఆదేశించినా ముందుకు సాగని విచారణ
- తనగంపాడు కేసుతోనే చేతులు దులుపుకున్న పోలీసులు
- ఉన్నతస్థాయి విచారణతోనే కలుగు వీడనున్న కంత్రీలు

వివరాలు 2లో..

## ఖమ్మం రూరల్‌లో ఛీటర్లకు చికిత్స ఎప్పుడో?




నకిలీ ధృవపత్రాలకు.. అక్రమ రిజిస్ట్రేషన్‌లకు.. కాలువల కబ్జాలకు నిలయమైన ఖమ్మం రూరల్ మండలం మరోసారి తెరపైకి వచ్చింది. తనగంపాడు రెవెన్యూ పరిధిలో నకిలీ ధృవపత్రాలు సృష్టించి 5.38 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యవహారం పోలీసు కేసుల వరకూ వెళ్లడం అక్రమాలకు నిలువెత్తు సాక్ష్యంగా నిలిచింది. గత మూడేళ్ల కాలంగా రూరల్‌లో ఓ ప్రముఖ రియల్టర్ కనుసన్నల్లో ఈ నకిలీ ధృవపత్రాల భాగోతం కొనసాగుతుండగా ఎట్టకేలకు పాపం పండి తనగంపాడు అక్రమం వెలుగుచూసింది. అయితే ఈ అక్రమానికి అక్షరాభ్యాసం చేసిన కంత్రీలు ఇప్పటికీ కలుగువీడకపోవడం అధికారుల చేష్టలుడిగిన తీరుకు నిదర్శనమవుతోంది. సీబీఐ స్థాయి విచారణ అవసరమైన ఈ వ్యవహారంలో కనీసం జిల్లా స్థాయిలో విచారణ కూడా జరగకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం



2లో..

# పరీక్ష రద్దుతో.. పరేషాన్!

**నిరాశకు గురి చేసిన ప్రశ్నాపత్రాల లీకేజి**

**ఆర్థికంగా నష్టపోయామంటున్న అభ్యర్థులు**

ఖమ్మం విద్యా విభాగం, ప్రభాతవార్త : గ్రూప్ 1 పేపర్ల లీకేజి వ్యవహారం బట్టబయలు కావడంతో లక్షలాది మంది నిరుద్యోగులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ప్రభుత్వ అసమర్థత, అధికారుల నిర్లక్ష్యమే లీకేజికి కారణమని బహిరంగంగా చెబుతున్నారు. కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం చేసిన పని ఎంతో మంది నిరుద్యోగుల గొప్ప గొప్ప ఆశయాలు, ఆశలపై నీళ్లు పోసినట్లు అయింది. ఇప్పటి వరకు నాలుగు పరీక్షలను రద్దు చేస్తున్నట్లు కమిషన్ ప్రకటించింది. గ్రూప్ - 1 ప్రిలిమ్స్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ), డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్(డిఏవో), ఏఈ అర్హత పరీక్షలు రద్దు చేస్తూ టిఎస్‌పిఎస్‌సి నిర్ణయించింది.

అన్ని పనులు పక్కకు పెట్టారు. అహర్నిశలు కష్టపడ్డారు. నిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టారు. ప్రైవేట్ ఉద్యోగాలు సైతం మానేసి పోటీ పరీక్షల ప్రిపరేషన్‌కు ప్రాధాన్యత ఇచ్చారు. ఎలాగైనా ఉద్యోగం సాధించాలని నిరంతరం శ్రమించారు. తల్లిదండ్రులు ఎంతో చెమటోడ్చి వ్యయప్రయాసలకు లోనై చదివించారు. తమ పిల్లలకు ఉద్యోగాలు రావాలని, మంచి ప్రయోజకులు కావాలని





16లో..

# సామాజిక న్యాయం కోసం పోరాడాలి

-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

## ఆర్టీసీ బస్సు, బైక్ ఢీ

- తల్లీ కొడుకు మృతి
- ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ వద్ద ఘటన



15లో..



# నకిలీలకు.. నాయకుడెవరు?

**(మొదటి పేజీ తరువాయి..)**

అధికారుల నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతూ ఖమ్మం రూరల్‌లో రోజుకో నకిలీ దృవపత్రాల భాగోతం వెలుగు చూస్తూనే ఉంది. నకిలీ దృవపత్రాల తయారీకి రూరల్ వేదికగా మారగా వాటి ఆధారంగానే ఇప్పటికే వేల కొద్దీ రిజిస్ట్రేషన్‌లు జరిగిపోయాయి. ఇక్కడ పనిచేసి బదిలీపై వెళ్లిన కార్యదర్శుల పేరుతో నకిలీ దృవపత్రాలు సృష్టించి 2,137 రిజిస్ట్రేషన్‌లు చేయించినట్లు తెలుస్తుండటం అక్రమానికి అద్దం పడుతుంది. పంట కాలువలను కబ్జా చేయడమే కాక వెంచర్ల ఏర్పాటు చేసి గృహ నిర్మాణ అనుమతులకు కూడా ఈ నకిలీ దృవపత్రాలనే వినియోగిస్తూ వచ్చారు. ఈ వ్యవహారం అప్పటి, ఇప్పటి అధికారులకు తెలిసిన విషయమే అయినా ఇప్పటి వరకు తెర వెనుక ఉన్న నకిలీ సృష్టికర్తలు ఇప్పటికే ఈ చీకటి వ్యవహారాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. రాష్టంలో మరెక్కడా లేని విధంగా ఒక్క కార్యదర్శి సంతకంతోనే వేలాది నకిలీ దృవపత్రాలు పుట్టుకు వస్తుండటం, వాటి ఆధారంగానే రిజిస్ట్రేషన్‌లు జరుగుతుండటం వంటి భారీ అక్రమానికి తెరలేచినా ఇప్పటికి అధికారులునోరు మెదపడం లేదు. సిబిఐ స్థాయి విచారణ అవసరమైన ఈ నకిలీ దృవపత్రాల కుంభకోణంలో జిల్లా అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూస్తుండటం పలు అనుమానాలకు తావిస్తుంది.

కాగా నకిలీ మరణ దృవీకరణలో తనగంపాడు రెవెన్యూలో 5 ఎకరాల భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యవహారం తాజాగా వెలుగు చూడటంతో మరోమారు రూరల్ మండలం తెరపైకి వచ్చింది. ఈ రేసులో నేడో రేపో నిందితులకు సంకెళ్ళు పడబోతున్నాయి. అయితే తనగంపాడు తీరుగానే రూరల్ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో వేల కొద్దీ రిజిస్ట్రేషన్‌లు నకిలీ దృవపత్రాలతోనే జరిగాయి. అందుకు సంబంధించిన ఆధారాలు రిజిస్టార్ కార్యాలయంలో భద్రంగా ఉన్నాయి. కాగా ఇంతటి సంచలనం సృష్టించిన ఈ వ్యవహారంలో ఉన్నతస్థాయి విచారణకు అడుగులు పడకపోవడం అందరిలో అయోమయానికి గురి చేస్తోంది.

ప్రధానంగా ఏదులాపురం గ్రామ పంచాయతీ పరిధిలో నాగరాజు అనే కార్యదర్శి పేరుతో 3 వేలకు పైగా నకిలీ దృవపత్రాలు పుట్టుకొచ్చాయి. ఈ దృవపత్రాలతోనే గృహ నిర్మాణ అనుమతులు, రిజిస్ట్రేషన్‌లు ఇప్పటికీ జరుగుతున్నాయి. అయితే అంతటితో ఆగకుండా ఈ నకిలీ దృవపత్రాలతోనే ఓ ప్రముఖ రియల్టర్ ఏదులాపురం చెరువు శిఖంలో వెంచర్ వేయడం, అక్కడ కూడా అదే దృవపత్రాలతో రిజిస్ట్రేషన్‌లు జరగడం ఇక్కడ జరిగిన అక్రమానికి అద్దపడుతోంది. ఈ నకిలీ దృవపత్రాలకు ఆది పురుషుడు ఓ ప్రముఖ రియల్టర్ కాగా ఆ తర్వాత మరి కొందరు రియల్టర్లు కూడా ఆయన చూపిన బాటలోనే నడిచారు. ఫలితంగా రూరల్‌లో ఈ నకిలీ బాగోతానికి అడ్డూ అదుపు లేకుండా పోయింది. కాగా ఈ విషయంపై జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించినా ఇప్పటికీ సమగ్ర సమాచారం ఆయనకు చేరకపోవడం వెనుక ఈ అక్రమంలో కొందరు అధికారుల పాత్రను బట్టబయలు చేస్తోంది.

ఖమ్మం రూరల్‌లో కాలువలు కూడా కబ్జాకు గురైన మాట వాస్తవమేనని వారికి గృహ నిర్మాణ అనుమతులు కూడా ఇచ్చారని, అక్రమాలపై నోటీసులు కూడా ఇచ్చామని, నీటి పారుదల శాఖ అధికారులు చెబుతుండగా గృహ నిర్మాణ అనుమతులు కూడా ఫోర్జరీవి కావడం గమనార్హం.కాగా ప్రస్తుతం తనగంపాడు కేసు వెలుగు చూడటంతో తీగలాగితే డొంక కదిలే అవకాశం ఉన్నప్పటికీ సంబంధిత అధికారుల సహకారం లేకుండా పోలీసులు మరింత లోతుగా విచారించే అవకాశాలు కనిపించడం లేదు.

---

# పరీక్షల రద్దుతో పరేషాన్!

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆశించారు. ఈ క్రమంలోనే ఖర్చుకు సైతం వెనుకాడకుండా పిల్లలను కోచింగ్‌లకు పంపి చదివింపించారు. పోటీ పరీక్షలు ఎంతో ఆత్మవిశాసంతో రాశారు. ఉద్యోగాలు వస్తాయనే నమ్మకం కూడా వారికి ఏర్పడింది. ఎంతో కాలం తరువాత పోటీ పరీక్షల నోటిఫికేషన్లు ప్రభుత్వం జారీ చేయడంతో అందివచ్చిన అవకాశాన్ని చేజార్చుకోవద్దనే ఉద్దేశ్యంతో అదే పనిగా చదువుతూ పరీక్షలు రాశారు. ఎంతో ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతీ యువకులు పేపర్ల లీకేజి వ్యవహారం బట్టబయలు కావడంతో లక్షలాది మంది నిరుద్యోగులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. గ్రూప్ - 1 ప్రిలిమ్స్ పరీక్షల పేపర్ల లీకేజికి సంబంధించిన వ్యవహారం ఒక్కొక్కటిగా బయటకు వస్తుండడంతో ఇంత తతంగం జరిగిందా అని ముక్కు మీద వేలేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. పరిస్థితులు గమనిస్తున్న నిరుద్యోగ యువతీ యువకులు ఆవేదనకు గురై ఆందోళనకు దిగారు. ప్రభుత్వ అసమర్ధత, అధికారుల నిర్లక్ష్యం లీకేజికి కారణమని బహిరంగంగా చెబుతున్నారు. కొందరు స్వార్ధ ప్రయోజనాల కోసం, ధనార్జన, లాభాపేక్ష కోసం చేసిన పని ఎంతో మంది నిరుద్యోగుల గొప్ప గొప్ప ఆశయాలు, ఆశలపై నీళ్లు పోసినట్లు అయింది. తీగ లాగితే డొంక కదిలినట్లు ఒక్కొక్క విషయం తెలుస్తుంటే గ్రూప్ - ప్రిలిమ్స్ రాసిన అభ్యర్థులు గుండెలు బాదుకుంటున్నారు. టిఎస్‌పిఎస్‌సి ఉద్యోగ పరీక్ష పేపర్ల లీకేజి నిరుద్యోగులను తీవ్ర మనస్థాపానికి గురి చేసింది. ఇప్పటి వరకు నాలుగు పరీక్షలను రద్దు చేస్తున్నట్లు కమీషన్ ప్రకటించింది. గ్రూప్ - 1 ప్రిలిమ్స్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఏఈఈ), డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్(డిఎవో), ఏఈ అర్హత పరీక్షలు రద్దు చేస్తూ టిఎస్‌పిఎస్‌సి నిర్ణయించింది. మరో మూడు పరీక్షలపై నిర్ణయం తీసుకోలేదు. ఈ ఏడాది జూన్ 11న గ్రూప్ - 1 ప్రిలిమ్స్ నిర్వహిస్తామని ఆ తరువాత మెయిన్స్ నిర్వహిస్తామన్నారు. పరీక్ష తేదీలు మాత్రం ఖరారు కాలేదు. మరో మూడింటిపై సందేహాలు కొనసాగుతున్నాయి. గ్రూప్ - 1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేయడంతో నిరుద్యోగుల ఆశలన్నీ అడియాశలయ్యాయి. చేస్తున్న ఉద్యోగాలు మానేసి అప్పు తెచ్చి కోచింగ్‌లు తీసుకోగా జరిగిన సంఘటనలు వారిని అయోమయ ంలో పడేశాయి. చంటి పాపలు ఉన్న మహిళలు సైతం పిల్లల ఆలనా పాలనా పక్కన పెట్టి అదే పనిగా చదవగా పరీక్ష రద్దుతో ఆందోళన చెందుతున్నారు. తిరిగి పరీక్ష నిర్వహణకు ఎంత కాలం పడుతుందో, ఇంకెన్ని రోజులు ప్రిపేర్ కావాలో అర్ధం కావడం లేదంటున్నారు. ఇంతకు ముందున్న ఏకాగ్రత తిరిగి ప్రిపేర్ కావడానికి ఉండదంటున్నారు. 2011లో గ్రూప్ - 1 నిర్వహించారు. పలు కారణ్యాలతో 2017లో ఎట్టకేలకు నియామకాలు పూర్తిగావించారు. దశాబ్ద కాలం తరువాత గ్రూప్ - 1 నోటిఫికేషన్ జారీ చేయగా ప్రశ్నాపత్రాల లీకేజి తీవ్రంగా నష్టపరిచిందని నిరుద్యోగులు వాపోతున్నారు. తిరిగి పరీక్షలు నిర్వహిస్తే అర్హత సాధిస్తామా అనే సందేహం వారి నుండి వ్యక్తమతుంది. ఈ నేపథ్యంలో ప్రశ్నాపత్రాల లీకేజికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని పలుచోట్ల ఆందోళనలు చేశారు. ఆందోళనకారులను, పరీక్షలు రాసిన అభ్యర్థులను పోలీసులు అరెస్టు చేశారు. ఇంత దారుణంగా ప్రశ్నాపత్రాల లీకేజి ఎప్పుడూ కాలేదంటున్నారు. నిరుద్యోగులు ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం నిరీక్షిస్తూ వయోపరిమితి దాటిపోతుందని ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ప్రభుత్వం నోటిఫికేషన్లు జారీ చేసి తీపి కబురు చెప్పింది, నిరుద్యోగులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ పోటీ పరీక్షలకు ధరఖాస్తులు చేసుకుని ఉద్యోగాలు సాధించాలని నిరంతర ం శ్రమించారు. ప్రశ్నాపత్రాల లీకేజి వారిని తీవ్ర మనస్తాపానికి గురి చేసింది. లీకేజిని అరికట్టడంలో ప్రభుత్వం, అధికారులు విఫలమవడంతో మరింత కాలం నిరీక్షించాలంటున్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఆశించిన నిరుద్యోగులకు ప్రస్తుతం చోటుచేసుకుంటున్న సంఘటనలు వారిని నిరాశ నిస్పృహల్లోకి నెట్టివేశాయి. ప్రశ్నాపత్రాలు లీకవుతుండడంతో టిఎస్‌పి ఎస్‌సిపై నిరుద్యోగులు నమ్మకాన్ని కోల్పోతున్నారు. ఎంతో పకడ్బందీగా, కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించి ప్రతిభకు పట్టం కట్టాల్సింది పోయి ప్రశ్నాపత్రాల లీకేజి పరంపర కొనసాగడంతో నిరుద్యోగులు అసంతృప్తి చెందుతున్నారు. ప్రభుత్వం, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

---

# వెయ్యి స్థంబాల గుడిపై కేంద్రం నిర్లక్ష్యం

**ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:**

సామాన్య ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించిన కాకతీయుల శిల్పకళ నైపుణ్యానికి చిహ్నంగా ఉన్న వెయ్యి స్తంబాల గుడికి గొప్ప చారిత్రక సంపదగా గుర్తింపు ఉన్నది. అదరుదైన శిల్పకళా వైభవానికి కేంద్రంగా ఉన్న వెయ్యి స్థంబాలు గుడిపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నదని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆదివారం వెయ్యి స్థంబాల దేవాలయాన్ని సందర్శించి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివాదాల కోసం ఆలయాలను గురించి మాట్లాడే బిజెపి ప్రభుత్వానికి ఈ ప్రాచీన ఆలయం మాత్రం పట్టడం లేదు. వెయ్యి స్థంబాలు ఆలయాల పునర్నిర్మాణం విషయంలో బిజెపి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నది. రాష్ట్రానికి చెందిన కిషన్‌రెడ్డి కేంద్ర పర్యాటక మంత్రిగా ఉన్న వరంగల్లోని వెయ్యి స్థంబాల గుడి పునర్నిర్మాణం ముందుకు సాగడం లేదు. కేంద్ర ప్రభుత్వం చిన్నచూపుతో 17 ఏండ్లుగా వేయి స్తంబాల గుడి పునరుద్దరణ పనులు ఒక ఇంచు ముందుకు పడటం లేదు. పునర్‌నిర్మాణం కోసం గుడిని విప్పి పెట్టి శిలలు, శిల్పాలు, ఎక్కడెక్కడో పడి ఉన్నాయి. వెయ్యి ఏండ్ల క్రితం నాటి ఈ గొప్ప నిర్మాణం ఇప్పుడు దయనీయంగా మారింది. దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన వెయ్యి స్థంబాల గుడి కేంద్ర పురావస్తు శాఖ పరిధిలో ఉన్నది. ఈ నిర్మాణంతో పాటు సమీప ప్రాంతంలోను రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి పనులు చేసేందుకు అనుమతి ఉండదు. వెయ్యి స్థంబాల గుడి పునర్నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం 2005లో ఆమోదం తెలిపింది. వెయ్యి స్థంబాల గుడికి మరమ్మత్తులు, ఆ ఆవరణంలోని విషాలమైన మండపాన్ని పూర్తిగా తొలగించి మళ్లి నిర్మించే పనులను కేంద్ర పురావస్తు శాఖ చేపట్టింది. వెయ్యి స్థంబాల ఆలయం మండపం పునరుద్దరణ కోసం 2006లో రూ.3.50 కోట్లను మంజూరి చేసింది. 2009 లోపు ఈ పనులు పూర్తి చేయాల్సి ఉండగా 2010 ఫిబ్రవరి 3న పనులు మొదలయ్యాయి. దీంతో చారిత్రిక వెయ్యి స్థంబాల గుడి మండపం పునర్‌నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. చారిత్రాత్మక వెయ్యి స్థంబాల దేవాలయాన్ని సందర్శిస్తే కళ్యాణ మంటపం పనుల్లో వేగం పెరుగుతుందనుకున్నాం డిసెంబర్ నెల వరకు కళ్యాణ మండపాన్ని పూర్తి చేసి వరంగల్ ప్రజలకు అంకిత చేస్తామని ప్రగల్భాలు పలికారు. డిసెంబర్ నెల పోయి మూడు నెలలు అయింది. మంత్రి ఇంకెప్పుడు అందిస్తారని చేస్తారని ప్రశ్నించారు.

---



## నల్ల కుబేరులకు కేంద్ర ప్రభుత్వం కొమ్ము కాస్తుంది

### సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నల్లధనాన్ని కక్కించి పేద ప్రజల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం నేడు అదే నల్ల కుబేర్లకు కొమ్ముకాస్తోందని సిపిఐఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్వి తమ్మినేని వీరభద్రం అన్నారు. మండలంలోని పసర గ్రామంలో కేంద్ర కమిటీ పిలుపుమేరకు నిర్వహిస్తున్న జనచైతన్య యాత్ర జిల్లా కమిటీ సభ్యులు బి రెడ్డి సాంబశివ అధ్యక్షతన ఏర్పాటు చేసిన, బహిరంగ సభలో వీరభద్రం మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అనేక వాగ్దానాలు చేసిందన్నారు. ప్రత్యేక రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, గత తొమ్మిది సంవత్సరాలుగా కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలను ఊడదీచారని అన్నారు. రూ.80లక్షలకోట్ల పన్నులు చెల్లించకుండా ఇతర దేశాల్లో దాచుకున్న వారికి బీజేపీ ప్రభుత్వం అండగా నిలిచిందని అన్నారు. స్వీస్ బ్యాంకుల్లో దాచిన నల్లధనాన్ని కటిస్తామని చెప్పి ఒక్కొక్క ప్రజానీకం అకౌంట్‌లో రూ.15లక్షలు జమ చేస్తామని హడావుడిగా అట్టహాసంగా జరిగిన ఖాతాలు ఓపెన్ చేయించి రూ.1 కూడా నల్లధనాన్ని తీసుకురాకుండా అనాలోచిత నోట్ల రద్దు నిర్ణయాన్ని తీసుకొని ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేసిందని అన్నారు. రైతాంగం పాదాయాన్ని డబుల్ త్రిబుల్ చేస్తామంటూ దొంగ చాటుగా నల్ల చట్టాలను తెచ్చి రైతుల ఉసురు పోసుకుందన్నారు. లక్షలాది మంది రైతులు 13 నెలల పాటు ఢిల్లీ నగర వీధులలో ఎముకలు కొరికే చలిలో వర్షంలో తడుస్తూ 700 మంది రైతులు చనిపోయిన వెనక్కి తగ్గకుండా చేసిన పోరాటానికి మోడీ తల వగ్గక తప్పలేదని అన్నారు. తెచ్చిన మూడు నల్ల చట్టాలను వాపస్ తీసుకుంటున్నట్టుగా ప్రకటించి తల దించుకున్నారని అన్నారు. 2022వ సంవత్సరానికి ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇల్లు కట్టించి ఇస్తామని దేశ వ్యాప్తంగా బుల్లెట్ రైలు పరిగెత్తిస్తామని చెప్పి తొమ్మిది సంవత్సరాలుగా ఏమీ సాధించకుండా కుబేర్లను పెంచి పోషిస్తుందన్నారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగానికి తూట్లు పొడిచారని లౌకిక ప్రజాస్వామ్యం లేదంటూ నిర్బంధ చట్టాలను తెచ్చి విద్యార్థి సంఘాల యువకులను రాజ ద్రోహం కేసులు ఇరికించి వారి ఉజ్వల భవిష్యత్తును కాలరాచారని అన్నారు. స్వచ్ఛంద సేవ రాజ్యాంగ సంస్తలైన సిబిఐ ఈడిలను విచక్షణ రహితంగా వినియోగించుకుంటూ ప్రతిపక్షాలపై దాడులు చేస్తూ విచారణలు అరెస్టుల పేరుతో భయభ్రాంతులకు గురి చేస్తూ పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో మత మతోన్మాద కేంద్రానికి వత్తాసు పలికిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పుడు మనతో కలిసి పోరాడేందుకు రావడం జరుగుతుందని అన్నారు. ఏది ఏమైనా ఇండ్ల ఇళ్ల స్థలాల కోసం పోడు భూముల పట్టాల కోసం రాష్ట్రంపై కూడా మన పోరాటం ఆగదని ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ ఇల్లు ఇళ్ల స్థలాల కొరకై మంత్రివర్గ ఉప సంఘం వేయగా దానికి కేటీఆర్ అధ్యక్షులుగా ఉన్నారని రాష్ట్రంలో కోటి కుటుంబాలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని ప్రకటించడం హర్షించదగన విషయమని అన్నారు. ములుగు జిల్లాలో ఇల్లు ఇళ్ల స్థలాల విషయంలో ఎమ్మెల్యే సీతక్క పేద ప్రజల తరుపున కలిసి రావాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పోతిరెడ్డి సుదర్శన్‌రావు, సూడి కృష్ణరెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పొదిల్ల చిట్టిబాబు, మండల కార్యదర్వి తీగగల ఆగిరెడ్డి, కడారి నాగరాజు, సప్పిడి ఆదిరెడ్డి, రెడ్డి పురుషోత్తం రెడ్డి, దేవరాజు, గట్టు రామకృష్ణ, కడారి అశోక్, బద్దం మోహన్‌రెడ్డి, రెడ్డి కరుణాకర్‌రెడ్డి, పట్టపు వెంకటరెడ్డి, కొల్లు మల్లారెడ్డి, అంబాల పోశాలు, మురళి, జిట్టబొయిన రమేష్, శారద, సువర్ణ, రాజేశ్వరి, ఉపేంద్ర చారి, సరిత పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన పంటలను పరిశీలించిన మంత్రి

**కొడకండ్ల, మార్చి19 ప్రభాతవార్త :**

మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం రాత్రి కురిసిన అకాల వడగండ్ల వర్షానికి కూలిన ఇండ్లు, నష్టపోయిన వరిపంటలను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రితోపాటు మండల ప్రజాప్రతినిధులు,పార్టీ శ్రేణులు,అధికారులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సర్కార్ ను తక్షణమే భర్తరఫ్ చేయాలి

**లీకేజీ బాధ్యులపై చర్యలు తీసుకోవాలి**

**కామేపల్లిలో కాంగ్రెస్ భారీ ప్రదర్శన**

*కామేపల్లి, మార్చి 19 ప్రభాతవార్త:*
టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు కామేపల్లి మండల కేంద్రంలో టీఎస్‌పిఎస్‌సి ఉద్యోగ నియామకాల ప్రశ్నాపత్రాల లీకేజీకి నిరసనగా బీఆర్ఎస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఆదివారం భారీ ప్రదర్శన, ధర్నా నిర్వహించారు.ప్రధాన సెంటర్‌లో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, కామేపల్లి జడ్పీటీసీ సభ్యులు, ఇల్లందు నియోజకవర్గ నాయకులు బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్ మాట్లాడుతూ నిరుద్యోగులను ఆశల పల్లకిలో ఊరిస్తూ ఎట్టకేలకు ఖాళీ ఉన్న అన్ని ఉద్యోగాలను ఒకేసారి భర్తీ చేస్తామని చెప్పి ఎన్నికల ముందు నోటిఫికేషన్ ఇచ్చినట్టే ఇచ్చి చావు కబురు చల్లగా చెప్పినట్లు ప్రశ్నాపత్రాలు లీకైనాయని కాబట్టి రద్దు చేస్తున్నామని పేర్కొంటూ విద్యార్థుల జీవితాలతో బిఆర్ఎస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతున్నాదని ఆగ్రహంను వ్యక్తం చేశారు.ఉద్యోగాలు ఇచ్చే ఉద్దేశ్యం లేనప్పుడు డ్రామాలు ఎందుకు ఆడాలి..? అని ప్రశ్నించారు.డ్రామాల వల్ల పొట్ట చేతిలో



పట్టుకొని ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్లకు, హాస్టళ్ళకు, స్టడీ సెంటర్లకు, లైబ్రరీలకు, పుస్తకాలకు రూ.వేలకు వేలు డబ్బులు ఖర్చుచేసి ఒక్కోపూట పస్తులుటూ కడుపుమాడ్చుకొని అవస్థలు పడి చదువుకుంటుంటే ఈ ప్రభుత్వంలో ఏ నోటిఫికేషన్ విడుదల చేసిన అందులో కావాల్సిన ఏదో ఒక తప్పు దొర్లించి కోర్టు కేసులు పడేలాగా చేసి గొడవలు ఉధృతం అయ్యేలాగా చేసి ఆ సాకుతో ఉద్యోగాలను రద్దు చేస్తూ దొంగ డ్రామాలు ఆడుతూ విద్యార్ధుల నిండు ప్రాణాలతో చెలగాటమాడటం సిగ్గుచేటని విమర్శించారు.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకపోతే ఇంకా ఈ ప్రభుత్వం ఎందుకు ప్రాజెక్టుల పేరుతో అమలు కాని పథకాల పేరుతో కాంట్రాక్టర్లకు, దొంగలకు ప్రజల సొమ్మును దోచిపెట్టడానికా...? అని ప్రశ్నించారు.వెంటనే టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన కోసం ఆందోళనలు ఉధృతం చేసి ప్రభుత్వాన్ని గద్దె దించేదాకా పోరాడుతామని హెచ్చరించారు.సిఎం కెసిఆర్,మంత్రి కెటిఆర్‌లు రాజీనామా చేయాలని,బిఆర్ఎస్ సర్కార్ ను తక్షణమే భర్తరఫ్ చేయాలని డిమాండ్



చేశారు.లీకేజీ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని,సిట్టింగ్ జడ్జిచేత విచారణ జరిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, జిల్లా నాయకులు మద్దినేని రమేష్‌బాబు, ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముక్తి సాంబశివరావు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవెండ్ల రామకృష్ణ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాయబారపు కవిరాజు, కిసాన్ సెల్ అధ్యక్షులు వరికొల్లు సైదులు, సీనియర్ పార్టీ నాయకులు భూక్యా లాలు, నల్లమోతు వెంకట నర్సయ్య, కొర్రా రాములు, దీవెల రంగయ్య, కోలా వెంకటేశ్వర్లు, దాసరి శ్రీను, దేవుళ్ళ సీతారాములు, కనకపూడి వీరస్వామి, గాడేపల్లి నర్సయ్య, అంబడిపూడి శ్రీను, దిండిగల శబరినాథ్, యువజన కాంగ్రెస్ నాయకులు ఆలోత్ శివ, మాలోత్ బావుసింగ్, ఆలోత్ మోహన్, మాలోత్ ప్రేమ్‌కుమార్, అజ్మీరా రమేష్, లావుడ్యా వినోద్, లావుడ్యా సాయి, మేకల అశోక్, నాగరాజు, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల వలన పంట నష్టం వాటిల్లిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి**

*కామేపల్లి, మార్చి 19 ప్రభాతవార్త:*
అకాల వర్షాల వలన పంట నష్టం వాటిల్లిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారంను తక్షణమే అందజేసి ఆదుకోవాలనిటీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు.కామేపల్లి మండలం ముచ్చర్ల, జాస్తిపల్లి పరిసర గ్రామాలలో ఆదివారం పర్యటించి అకాల వర్షాల వల్లన దెబ్బతిన్న మిర్చి, మొక్కజొన్న, పెసర పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.బాధిత రైతులను నష్టం వివరాలను అడిగితెలుసుకున్నారు.సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే పంటలను పరిశీలించి నష్టాలపై సమగ్ర నివేదికను రూపొందించి త్వరితగతిన



ప్రభుత్వానికి పంపించి పంట పరిహారం రైతులకు అందేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి,జడ్పీటీసీ సభ్యులు, ఇల్లందు నియోజకవర్గ నాయకులు బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, జిల్లా నాయకులు మద్దినేని రమేష్‌బాబ్, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, ఇల్లందు నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి ముక్తి సాంబశివరావు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దేవుండ్ల



రామకృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయబారపు కవిరాజు, కిసాన్ సెల్ అధ్యక్షులు వరికొల్లు సైదులు, సీనియర్ నాయకులు భూక్యా లాలు, కొర్రా రాములు, కోలా వెంకటేశ్వర్లు, దాసరి శ్రీను, గాడేపల్లి నర్సయ్య, అంబడిపూడి శ్రీను, దిండిగల శబరినాథ్, యువజన కాంగ్రెస్ నాయకులు ఆలోత్ శివ, మాలోత్ బావుసింగ్, ఆలోత్ మోహన్, మాలోత్ ప్రేమ్‌కుమార్, అజ్మీరా రమేష్, లావుడ్యా వినోద్, లావుడ్యా సాయి, మేకల ఆశోక్, నాగరాజు, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్‌లో వైరల్ ఫివర్, ఇన్ఫెక్షన్‌లకు వాతావరణ మార్పులు కారణం

*వైరా, మార్చి19,ప్రభాతవార్త:*
సమ్మర్‌లో వస్తున్న వైరల్ పివర్ ఇన్ఫెక్షన్‌లకు వాతావరణ మార్పులు కారణమని ప్రముఖ వైద్యులు చీకటి భారవి, బోడేపూడి కళానిలయం కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం వైరా సిపిఐ(ఎం) కార్యాలయంలో ప్రతి నెలా మూడో ఆదివారం నిర్వహించే బోడేపూడి వైద్యశిబిరాన్ని 93వ నెల విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చీకటి భారవి, బొంతు రాంబాబు మాట్లాడుతూ ప్రకృతితో ముడిపడి జీవరాశులు మనుగడ ఆధారపడి ఉందని, ప్రకృతి వనరులను కార్పొరేట్ శక్తులు తమ లాభాలు కోసం విధ్వంసం చేస్తున్నారని, భవిష్యత్తులో మరింతగా అనారోగ్య సమస్యలు ప్రజలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రజలు మెరుగైన వైద్యం కోసం తమ సంపాదనలో అధిక భాగం ఖర్చు చేయాల్సిన ఒత్తిడికి గురవుతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య రంగాన్ని పటిష్టపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జట్ల రంగారావు, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు ప్రజలకు ఉచితం వైద్యసేవవలు అందించారు. ఈ కార్యక్రమంలో సుంకర సుధాకర్, తోట



నాగేశ్వరరావు, బొంతు సమత, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్‌రావు, మాదినేని రజిని, అనుమోలు రామారావు, యనమద్ది రామకృష్ణ, కంభంపాటి సత్యనారాయణ, శీలం నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వేంసూరు మండల పార్టీ అధ్యక్షులు



# నేరాలు-దారుణాలు

## పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి




*కామేపల్లి, మార్చి 19 ప్రభాతవార్త:*
గత 4రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు కామేపల్లి మండల వ్యాప్తంగా వ్యవసాయ పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని

సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ఎన్‌వి రాకేష్ ఆరోపించారు.మిరప, వరి, మొక్కజొన్న, మామిడి పంటలు వేసిన రైతులు బాగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.కామేపల్లి మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాకేష్ పాల్గొని మాట్లాడుతూ.ఆరుగాలం కష్టపడి రూ.లక్షలు పెట్టుబడి పెట్టి సాగు చేస్తే పంటలు పండి చేతికి వచ్చే సమయాన కురిసిన అకాల వర్షాల వలన రైతులు కోలుకోని విధంగా నష్టపోయారని తెలిపారు.పంటల కోసం తెచ్చిన అప్పులు రైతులను ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన సర్వే చేసి రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ప్రజాపంథా మండల నాయకులు చల్లా రాజు, అజ్మీర కిషన్, రాంబాబు, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత



*కామేపల్లి, మార్చి 19 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం బాసిత్‌నగర్ గ్రామంలో ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 10వ,తరగతి విద్యార్ధులకు పరీక్ష సామాగ్రిని ఆదివారం అందజేశారు.25మంది విద్యార్థిని, విద్యార్ధులకు పరీక్ష సామాగ్రి అందజేయడం జరిగింది.అదే విధంగా గత సంవత్సరం 10వ,తరగతిలో ఉత్తమ ఫలితాలను కనబరిచిన విద్యార్థిని, విద్యార్ధులకు ప్రథమ, ద్వితీయ బహుమతిగా ఆర్థిక ప్రోత్సాహంను అందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దారావత్ బాలునాయక్, ఎంపీపీ బానోత్ సునీతరామదాసు నాయక్,ఎస్ఎంసి చైర్మన్ భూక్యా రాందాస్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.గిరిధర్‌సింగ్, బి.శ్రీను, రాందాస్, శంకర్, శ్రీను, ప్రసాద్, కిరణ్,విద్యార్థిని, విద్యార్ధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నవ్యశ్రీ గ్రూఫ్ స్వీట్ హోంను పరిశీలించిన డీఆర్‌డిఏ

*సత్తుపల్లి,మార్చి 19,ప్రభాతవార్త:*
సత్తుపల్లి మండలం, కిష్టారం జీపీ ప్రగతి గ్రామ సమాఖ్య నందు నవ్యశ్రీ గ్రూఫ్ మెంబర్ విజయలక్ష్మి నడుపుతున్నటువంటి స్వీట్ హోం తయారీని ఖమ్మం డిఆర్‌డిఏ విద్యాచందన పరిశీలించారు. సెర్ప్ , డీఆర్‌డిఏ అనుసంధానంతో ప్రధానమంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజెస్ స్కీం కింద ఏపిజివిబి సత్తుపల్లి బ్యాంకు ద్వారా రూ. 2 లక్షలు రుణం తీసుకొని కిష్టారం జిపి ప్రగతి సమాఖ్య సాయి బాలాజీ గ్రూఫ్ మెంబర్ కృష్ణకుమారి కొనుగోలు చేసిన పిండి మిల్లును, మరియు నవ్యశ్రీ గ్రూఫ్ విజయలక్ష్మినడుపుతున్న స్వీట్ అండ్ హాట్ తయారీ అమ్మకాలను పరిశీలించి సభ్యులతో డీఆర్‌డిఏ విద్యాచందన మాట్లాడారు. ఆమె వెంట ఎంపిడివో సీహెచ్ సుభాషిణి, ఫామ్ డిపిఎం శ్రీనివాస్, ఏపీవో బాబురావు, సీసీలు నరేందర్, రామారావు,శ్రీనివాస్,కృష్ణ, ఈవోఏలు, ఫీల్డ్ అసిస్టెంట్ కె. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

## -మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నిరసన ఆందోళన



మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 19: టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ వ్యవహారాన్ని నిరసిస్తూ మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను అంబేద్కర్ సెంటర్లో దహనం చేశారు. అనంతరం కాంగ్రెస్‌పార్టీ పినపాక నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ.. టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ వ్యవహారంపై టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆదేశాలతో మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలన అధ్వాన్నంగా మారిందన్నారు. ఉద్యోగాల కోసం ఉమ్మడి రాష్ట్రంలో సరైన న్యాయం జరగడంలేదని, దశాబ్దాలపాటు యువత తెలంగాణ కోసం పోరాటం చేసి జీవితాలను త్యాగం చేసి రాష్ట్రాన్ని తెచ్చుకుంటే తెలంగాణాలో కేసీఆర్ పాలనలో ఉద్యోగ నియామకాలు అవహాస్యంగా పరిణమించాయన్నారు. పేపర్ లీకేజీకి బాధ్యతవహిస్తూ మంత్రి కేటీఆర్ వెంటనే రాజీనామా చేయాలన్నారు. కేసీఆర్, కేటీఆర్‌ల పాలనలో ఉద్యోగ నియామకాలలో అడ్డగోలుగా అవినీతి డబ్బులకు ఉద్యోగాలు అమ్ముకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్‌రెడ్డి, కొర్సా ఆనంద్, సాంబశివరావు, వరలక్ష్మి, కూరపాటి సౌజన్య, రామ్మూర్తి, సత్యనారాయణ, మాధవరావు, షేక్ లతీఫ్, శివ, కళ్యాణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులవద్దకే భద్రాద్రి రాముని తలంబ్రాలు

### - కార్గో ద్వారా సరఫరా

### -మణుగూరు డిపోమేనేజర్ బి.స్వామి

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 19: తెలంగాణ రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీ కార్గో ద్వారా భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి వారి తలంబ్రాలు భక్తులకే నేరుగా అందజేయనున్నట్లు, ఈ అవకాశాన్ని భక్తులు ఉపయోగించుకోవాలని మణుగూరు ఆర్టీసీ డిపోమేనేజర్ బి.స్వామి అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. రాముని కళ్యాణానికి వెళ్లలేని భక్తులకు ఆర్టీసీ మంచి సువర్ణఅవకాశం కల్పించిందన్నారు. కార్గో సెంటర్ల ద్వారా రూ.116లు చెల్లించి శ్రీరామచంద్రస్వామి కళ్యాణానికి వెళ్లలేని భక్తులు ఎంతో పవిత్రంగా భావించే స్వామివారి తలంబ్రాలను పొందవచ్చునన్నారు. మణుగూరు ఆర్టీసీ డిపో పరిధిలోని సురక్షాబస్టాండ్, అశ్వాపురం, మొండికుంట, కరకగూడెం, బయ్యారం కార్గో పాయింట్ల నందు తలంబ్రాలు బుక్‌చేసుకోవచ్చునన్నారు. మరిన్ని పూర్తివివరాలకు మణుగూరు ఆర్టీసీ డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సైదులును 9154298588 ఫోన్‌నెంబరులో సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు.

## వీఫర్‌యూ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 19:



మణుగూరు మండల పరిధిలోని కమలాపురం గ్రామానికి చెందిన పుల్లమ్మ అనే వృద్ధురాలుకు ఆదివారం వీఫర్‌యూ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 2నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అనంతరం ట్రస్ట్‌సభ్యులు మాట్లాడుతూ.. నిరుపేదలకు, అనాధవృద్ధులకు సహాయసహకారాలు అందించేందుకే ట్రస్ట్‌ను ఏర్పాటుచేసినట్లు, ఇలాంటి కార్యక్రమాలను మున్ముందు ఎన్నో చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్‌రూమ్ కాలనీల్లో డ్రైన్లు నిర్మించాలి

### - సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా మండల కార్యదర్శి ఎండీ.గౌస్

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 19:** డబుల్‌బెడ్‌రూమ్ కాలనీలలో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా మండల కార్యదర్శి ఎండీ.గౌస్ అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని చినరావిగూడెం గ్రామంలో డబుల్‌బెడ్‌రూమ్ కాలనీని సందర్శించి పరిశీలించారు. అంతర్గతరోడ్లు, డ్రైన్లు లేక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగాలేక మురుగునీరు ఇండ్లల్లో నుంచి ప్రవహిస్తుందన్నారు. దీంతో కాలనీలవాసులు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. మంచినీటిసరఫరా సరిగాలేదని, వీధిలైట్లు వెలగడంలేదని సంబంధిత అధికారులు సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీవన్, నాగమణి, చుక్కమ్మ, ఉపశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## వేటాడుతున్న గ్రామ సింహాలు

### -బయట తిరగలంటే బెంబేలెత్తుత్తున్న జనాలు

పినపాక ప్రభాతవార్త:



మండల వ్యాప్తంగా విధికుక్కలు స్వైరవిహారం చేస్తూ కనపడ్డ ప్రతిఒక్కరిని వేటాడి మరి గాయపరుస్తున్నాయి. చిన్నపిల్లలు ఆరుబయటకు వస్తే చాలు వారి వెంటపడి మరి తీవ్రంగా గాయపరుస్తున్నాయి. మండల కేంద్రానికి చెందిన ఎండి.అశ్వాన్ బాలుడిని, వడపల్లి సాయిపవన్ అనే యువకుడిని ఆదివారం వీధికుక్కలు వెంటబడి మరి తీవ్రగాయాలు పలు చేశాయి. ప్రక్కనే ఉన్న స్థానికులు స్పందించి వెంటనే వైద్య నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మండలంలోని ప్రతి గ్రామంలో స్థానిక ప్రజలు తమ అవసరాల నిమిత్తం బయటకు రావాలన్న భయపడుతున్నారంటే వీధికుక్కల సమస్య ఎంతగా ఉందో అర్థం అవుతుంది. పంచాయతీ అధికారులు స్పందించి వీధికుక్కల బెడద నుంచి ప్రజలను విముక్తి కలిగించాలని కోరుతున్నారు. అదేవిధంగా ప్రభుత్వ వైద్యశాలలో కుక్కలు కరిస్తే అందించే వైద్యానికి సంబంధించిన మందులను అందుబాటులో ఉండేలా చూడాలని కోరుతున్నారు.

## అకాల వర్షం- పంటలు నష్టం

### -అకాల వర్షానికి పూర్తిగా నేలకొరిగిన మొక్కజొన్న

ఆళ్లపల్లి ప్రభాతవార్త:

ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు చేతికొచ్చే సమయంలో ప్రకృతితో కూడిన అకాల వర్షం రైతులలో ఒక్కసారిగా గుండెలు పగిలిపోయేలాగా పంట నష్టం వాటిల్లింది. ఆళ్లపల్లి మండల కేంద్రంలో ప్రకృతి వర్షం ఈదురు గాలులతో కన్నెర్ర చేయడంతో సుమారు 50 ఎకరాల మొక్క జొన్న పంట నష్టం వాటిల్లింది. ఒక రైతుకి ఒక ఎకరానికి 50 వేలు చొప్పున పెట్టుబడి పెట్టి పంట చేతికొచ్చే సమయంలో శనివారం సాయంత్రం ఈదురు గాలులతో వర్షం రావడంతో సుమారు 50 ఎకరాల పంట పొలాలలో మొక్కజొన్న నేలకు ఒరిగిపోయింది. అసలు ఏజెన్సీ ప్రాంతంలో అప్పులు తెచ్చి వ్యవసాయం చేసుకుంటున్నా రైతులు ఒక్కసారిగా అకాల వర్షాలు రావడంతో మొక్కజొన్న నేలకు వరగడంతో ఒక్కసారి రైతులు గుండెల పగిలిపోయే విధంగా ఆవేదన వ్యక్తం చేయుస్తున్నారు. జిన్నెలగూడెం, తీగలచా, సీతానగరం గ్రామాలో 50 ఎకరాలు నష్టపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.



## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### -కాంగ్రెస్ నాయకులు పోలిబోయిన శ్రీవాణి

పినపాక ప్రభాతవార్త:



గత మూడు రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలిబోయిన శ్రీవాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పోలెబోయిన శ్రీవాణి మండల పరిధిలోని చింతల బయ్యారం, వెంకటరావుపేట, సింగిరెడ్డిపల్లి గ్రామాలలో ఆదివారం పర్యటించి అకాల వర్షానికి పంటనష్టపోయిన మిర్చి, మొక్కజొన్న, వరి పండించిన రైతులను కలిసారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వరి పంటతో పాటు వాణిజ్య పంటలైన మిర్చి, మొక్కజొన్న పండిస్తున్నా రైతులు అప్పులు చేసి కౌలుకు పొలాలు తీసుకొని పంట పండించి జీవనం కొనసాగిద్దాం అనుకుంటే చీడపీడలతో ప్రభావంతో సగం పంటను నష్టపోయి ఇబ్బందులు పడుతున్న తరుణంలో అకాల వర్షాల కారణంగా మిగిలిన సగం పంటను కూడా కోల్పోయి అప్పులు తీరక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి విపత్కర సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంట నష్టపరిహారం చెల్లించి వారి కటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గట్ల శ్రీనివాస్‌రెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇండ్లు కోల్పోయిన పేదలకు పునరావాసం కల్పించాలి

కొత్తగూడెం, మార్చి 19 - ప్రభాతవార్త: అకాల వర్షాలకు ఇండ్లు నేలమట్టమై నిరాశ్రయులైన పేదలకు పునరావాసం కల్పించాలని, పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా కోరారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో... తెల్లవారు జామున కురిసిన భారీ వర్షాలకు లక్ష్మీదేవిపల్లి మండలంలోని లక్ష్మీపురం, బొజ్జలగూడెం, తిప్పగుట్ట తదితర ఏజెన్సీ గ్రామాల్లో పేదల ఇండ్లు నేలమట్టమయ్యాయని అన్నారు. సర్వస్వం కోల్పోయిన పేదలను ప్రభుత్వం ఆదుకోవాలని, వారికి పక్కా గృహాలు మంజూరు చేయాలని, అత్యవసర సాయంగా ప్రతీ కుటుంబానికి రూ.10 వేలు అందించాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు పూర్తిగా నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

# టీఎస్పీఎస్సీ నిరుద్యోగులకు రూ. 2లక్షలు నష్టపరిహారం చెల్లించాలి

రాష్ట్ర ఐటీ కన్వీనర్ బీపీ నాయక్

***బోనకల్, మార్చి 19, ప్రభాతవార్త :***

స్థానిక మండల కేంద్రంలోని బీపీ నాయక్ క్యాంపు కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు వీరపనేని అప్పారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రసంగించిన రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ బీపీ నాయక్, ఆయన మాట్లాడుతూ... టీఎస్పీఎస్సీ పెపర్ లీక్ వ్యవహారంలో కేటీఆర్ బాధ్యతార హితంగా పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని, ఇది కేవలం ఒకరిద్దరు చేసిన తప్పిదం మాత్రమే కాదు... వీటి వెనక మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులతో పాటు ఎమ్మెల్సీ కవితల హస్తం కూడా ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఘటన పైన సిట్టింగ్ జడ్జీల సమక్షంలో విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తే సేట్ అధికారులకు ఇచ్చామని సాక్షాలను తారుమారు చేయడానికి కేటీఆర్ ప్రయత్నం చేస్తున్నారని, 30లోల మంది నిరుద్యోగులు టీఎస్పీఎస్సీ నమ్ముకొని వారి రజీవితాలను, ప్రాణాలను పణంగా పెట్టి ఉద్యోగాల కోసం పోరాటం చేస్తుంటే, ఇంత



బాధ్యతారహితంగా ప్రవర్తించి లీకేజ్ అయింది. అది కేవలం ఒకరిద్దరి తప్పిదం మాత్రమే. ఈ ఘటనతో ప్రభుత్వానికి ఏ సంబందం లేదని బుకాయిస్తూ మాట్లాడటం కచ్చితంగా నిరుద్యోగుల్లో అనుమానాన్ని రేకెత్తిస్తుందని, పరీక్ష పేపర్లు అమ్ముకునే స్థాయికి ఈ ప్రభుత్వం దిగజారిందని, టీఎస్పీఎస్సీ చైర్మన్ ఒకరిదనఓదరు బదనం చేసి రాష్ట్ర ప్రరభ/త్వం ఈ కుంభకోణాన్ని పక్కదారి పట్టిస్తుందని అన్నారు. లక్షల మంది నిరుద్యోగులు లక్షలు కూడబెట్టి సమయాన్ని వెచ్చించి కుటుంబానికి దూరంగా ఉండి పరీక్షల కోసం సాధన చేస్తుంటే వారి నమ్మ కాన్ని వారి కృషిని ఈ ప్రభుత్వం దొడ్డిదారిలో అమ్ముకుంటుందని, నిరుద్యోగులు టీఎస్పీఎస్సీని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని సమ్మె ప్రసక్తిలో లేరని, నష్టపోయిన నిరుద్యోగులందరికి తలా రూ. 2లక్షలు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని, అట్లాగే రాష్ట్రంలో ఉన్న 30లక్షల మంది నిరుద్యోగులు అందరికీ వెంటనే నిరుద్యోగ భృతి చెల్లించాలని, గత 6మాసాలుగా నిర్వహించిన అన్ని టీఎస్పీఎస్సీ పరీక్షలను రద్దు చేసి సెట్టింగ్ జడ్జీల సమక్షంలో కమిటీని ఏర్పాటు చేసి పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని, పరీక్షలను కూడా సజావుగా నిర్వహజంచలేదని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని వెంటనే రద్దు చేయాలని భారతీయ జనతా పార్టీ నుండి డిమాండ్ చేశారు. ఈ విషయం పైన గవర్నర్ త్వరలోనే కలుస్తామని, నిరుద్యోగులందరికీ న్యాయం చేకూర్చేలా పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు జంపాల రవి, కారంగుల మురళీకృష్ణ, కలాసాని పరశు రాం, మరిది పరశురాముడు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఉచిత మెగా వైద్యశిబిరం విజయవంతం



***బోనకల్, మార్చి 19, ప్రభాతవార్త :***

మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో ఆదివారం కొంగర రామయ్య, నాగరత్నం, రవికుమార్ జ్ఞాపకార్థం సంకల్ప సీస్టార్ హస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిభిరం విజయవంతమైంది. ఈ వైద్యశిబిరాన్ని ఎంపీటీసీ పిల్లలమర్రి మహేశ్వరి ప్రారంభించారు. ఈ శిబిరంలో గుండె, కిడ్నీ,కీళ్ళనొప్పులు, షగుర్, బీపీ, క్యాన్సర్‌లకు సంబంధించి నిపుణులైన వైద్యులు డా।। గంగరాజు, వంశీ, సీతారాం, చైతన్య, రాకేష్, డా।। అనిల్‌రెడ్డిలు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 600మందికి వైద్య పరీక్షలు నిర్వహించి రూ. 2లక్షలు విలువ చేసే మందులను అందజేశారు. ఈ సందర్భంగా డా।। రాకేష్ సొంత గ్రామం కావడంతో పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందించాలనే సంకల్పంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం ఆపేరేషన్ అవసరమైన వారికి తమ హాస్పిటల్‌లో రాయితీపై ఆపరేషన్‌లు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ నిర్వాహకులు కొంగర వెంకటనారాయణ, పూర్ణచందర్‌రావు, డా।। హసన్, నాయకులు బందం నాగేశ్వరరావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, బందం శ్రీను, జక్కా నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న పువ్వాళ్ళ



***బోనకల్, మార్చి 19, ప్రభాతవార్త :***

మండల కేంద్రంలోని గాంధీ పథం నాయకులు పాసంగులపాటి కోటేశ్వరరావు మనవళ్ళ పంచేల వేడుక స్థానిక ఎస్ఆర్ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించారు. జిల్లా కాంగ్రెష్ అద్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మారుపల్లి ప్రేమ్‌కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భద్రూ నాయక్, అంతోటి తిరుపతిరావు, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవినీతి ఇసుక రవాణాకు అంతు లేదు

- ఆంధ్రా టూ ఖమ్మం ఆగని అక్రమ ఇసుక రవాణా
- వందల సంఖ్యలో రాత్రింబగళ్ళు లారీలు ద్వారా రవాణా
- అక్రమ రవాణా వెనక ఓ మంత్రి హస్తం ఉందని ఆరోపణలు
- చోద్యం చూస్తున్న రెవిన్యూ , మైనింగ్, అధికారులు

***చింతకాని, మార్చి 19, ప్రభాతవార్త :***

"రాజులు తలుచుకుంటే దెబ్బలకు కొదివేముంది"... అనే చందంగా ఓ అధికార పార్టీకి చెందిన ఓ మంత్రి ఇసుక అక్రమ రవాణాకు అభయం ఇస్తే ఇంకేముంది. అవినీతి ఇసుక రవాణాకు అంతులేకుండా పోయింది. నిత్యం రాత్రి పగలు వందల సంఖ్యలో లారీల ద్వారా ఆంధ్రా నుంచి బోనకల్, చింతకాని మీదుగా ఖమ్మంకి ఇసుక రవాణా చేస్తున్నా గాని అధికారులలో చలనం లేకపోగా "నిమ్మకు నిరేత్తినట్లు" వ్యవహరిస్తున్న తీరు పలు విమర్శలకు దారి తీస్తుంది. వక్రమార్గంలో రవాణా జరుగుతుంటే కనీసం అటువైపు కూడా కన్నెత్తి చూడని దుస్థితి నెలకుందంటే ఈ అక్రమ రవాణా బరితెగింపు ఏ స్థాయిలో ఉందో చూస్తే అర్థమౌతుంది. చింతకాని, బోనకలన సరిహద్దు ప్రాంతమైన ఆంధ్రా రాష్ట్రంలో ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం మంగోల్లు, కన్నివీదు, ఇసుక క్వారీల నుంచి వందల సంఖ్యలో లారీలు ద్వారా ఇసుకను ఖమ్మం పట్టణానికి నిత్యం రవాణా జరుగుతుంది. ఈ కథ అంతా కూడా అధికారుల కళ్ళముందే వారి కనుసన్నల్లోనే జరుగుతున్నా గాని కనీసం నియంత్రించే చర్యలు చేపట్టకపోవడం ఏంటని పలువురు విమర్శిర స్తున్నారు. చర్యలు తీసుకోవాల్సిన రెవిన్యూ, మైనింగ్ శాఖాధికారులు తనిఖీలు చేయకుండా మౌనంగా ఉండటం ఏంటని పలువురు



ప్రశ్నిస్తున్నారు. ఇట్టి అక్రమ ఇసుక రవాణా వెనుక అధికార పార్టీకి చెందిన ఓ మంత్రి హస్తం ఉందని అందుకే అధికారులు కళ్ళుండి కళ్ళు లేని కబోదిలా వ్యవహరిస్తున్నారని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. బరితెగించి యధేశ్చగా ఎటువంటి వే బిల్లులు లేకుండా జీరోలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న క్రమంలో ఎవరైనా ఆపితే ఓ మంత్రి పేరు చెప్తే వదిలిపెట్టే పరిస్దితి నెలకొందని విమర్శలు వస్తున్నాయి.

**- చోద్యం చూస్తున్న మైనింగ్, రెవిన్యూ....**

మండలంలో ఒక సామాన్యుడికి ఇసుక అవసరం ఉండి సమీపంలో ఉన్న చిన్న మండవ మున్నేరు నుండి ఎడ్లబండ్లు ద్వారా, ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తే "ఊళ్ళో వారి పెళ్ళికి కుక్కలు మొరుగుతున్నాయ"నే రీతిలో హడావుడి చేసి కేసులు నమోదు చేసి వారిని పలు రకాలుగా బెదిరింపులకు పాల్పడుతూ...



రోజుల తరబడి ట్రాక్టర్లను తమ స్వాధీనంలో ఉంచుకునే రెవిన్యూ, మైనింగ్ శాఖల అదికారులకు ఇంత భారీ స్థాయిలో అక్రమ ఇసుక రవాణా జరుగుతుంటే వారికి ఏమీ తెలియనట్లు వ్యవహరించడం దీని వెనుక దాగి ఉన్న ఆంతర్యం ఏమిటో అని పలువురు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. రాత్రికాల సమయంలో జరిగే చీకటి జీరో ఇసుక దందా నిర్వహించడానికి పలు శాఖల అధికారులు సహకారం పూర్తిస్థాయిలో ఉందని పలువురు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఏది ఏమైనా అవినీతి అక్రమ ఇసుక రవాణా పూర్తి స్థాయిలో అధికారుల సహకారంతోనే జరుగుతుందనేది నానుడు వాదన... ఏది ఏమైనప్పటికిని ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఈ అక్రమ ఇసుక రవాణాపై కొరడా రులోపించి అక్రమానికి అడ్డుకట్టేయ్యాలని పలువురు కోరుతున్నారు.

# పేపర్ లీక్ వ్యవహారంలో దోషులను కఠినంగా శిక్షించాలి.

***మధిర, మార్చి 19, ప్రభాతవార్త :***

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో జరిగిన అక్రమాలు పేపర్ లీకేజీలపై పారదర్శక విచారణ చేపట్టడంతో పాటు నింధితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం మధిర పట్టణంలో నిరసనను ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి, శాసనసభ పక్షనేత మల్లు భట్టి విక్రమార్కల ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్‌లు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో ఎలుగులోకి వచ్చిన పేపర్ లీకేజీ కుంభకోణం వల్ల నేడు తెలంగాణ రాష్ట్రంలో సుమారు 30లక్షల మంది నిరుద్యోగులు తమ విలువైన సమయాన్ని కోల్పోయారని, ఇందుకు కారణమైన తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌ను వెంటనే విధుల నుండి తప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కుంభకోణంలో లోతైన దర్యాప్తు కొనసాగడం ద్వారానే ఎవరి పాత్ర ఏ మేరకు ఉన్నదో వెళ్ళడవుతుందని, ఎందుకు రాను రాను ఈ కేసు విచారణను సుప్రీంకోర్టు విశ్రాంత జడ్జితో విచారణకు ఆదేశించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆరధీనంలో నడిచే సీట్ దర్యాప్తు వలన దోషులు తప్పించుకునే అవకాశం ఉన్నదన్నారు. రాష్ట్రంలో ప్రతి విషయంలో జోక్యం చేసుకొని వ్యవహరిస్తున్న మంత్రి కేసీఆర్ తక్షణమే తన పదవికి రాజీనామా చేసి నైతికతను నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. అదే ఉజ్వాత భవిష్యత్ ఉన్న యువకులు ఆత్మహత్యలు చేసుకోకుండా పోరాట స్పూర్తితో ఉండాలని కోరారు. పేపర్ లీకేజి విషయంలో నింధితులను శిక్షించాలని, నిరుద్యోగుల విషయంలో న్యాయం జరిగే వరకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, శాసన పక్షనేత మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కాంగ్రెష్ పార్టీ మద్దతు ఇస్తుందని, అదే విధంగా 2024లో నూతన ప్రభుత్వం ఏర్పడగానే ఖాళీగా ఉన్న ం 2లక్షల ఉద్యోగాలు వెంటనే భర్తీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ తరుపున హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తుమాటి నవీన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలివేరు బుచ్చిరామయ్య, కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వరరెడ్డి, మండల ఎస్టీ సెల్ అద్యక్షుడు బాణావత్ వెంకటరమణనాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, పట్టన బీసీ సెల్ అధ్యక్షుడు బిట్ర



ఉద్దండయ్యా, మైనార్టీ సెల్ అధ్యక్షుడు జహంగీర్, సంపాసాల రామకృష్ణ, పగిడిపల్లి డేవిడ్, కోట డేవిడ్, కళ్యాణ్, పుట్ట పుల్లారావు, ఆదిములం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి, యూత్ కాంగ్రెష్ నాయకులు కొంగల సతీష్, సక్కిటలా కృష్ణారావు, సామినేని కోటేశ్వరరావు, ములుగు బ్రహ్మ, పి శంకర్‌రావు, ఎస్‌కె జమీల్‌పాష, మాగంటి జంపయ్య, పి సురేష్, కత్తి పుల్లారావు, భూక్యా రాంబాబు, పుట్టా రవి, ఎస్‌కె మహేష్, కె మధు, పార్శపు భూపతి, పి కోటేశ్వరరావు, డి కృష్ణ, పగిడిపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.




# గాలిదుమారానికి కూలిన ఇళ్లు

- మండలంలో 30 రేకుల ఇళ్లు ధ్వంసం
- నిరాశ్రయులైన ఆదివాసీ గిరిజనులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి

లక్ష్మీదేవిపల్లి, మార్చి 19 - (ప్రభాతవార్త):

గత మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు లక్ష్మీదేవిపల్లి మండలంలోని తిప్పగుట్ట బొజ్జలగూడెం, లక్ష్మీపురం చింతకుంట పలు గిరిజన గ్రామాల్లోని ఆదివాసీ గిరిజన ఆవాస గృహాలు ధ్వంసమయ్యాయి. సుమారు 50 ఇండ్లు భారీ వర్షానికి ధ్వంసం కాగా వాటిలో 20 గిరిజన కుటుంబాల ఇండ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయి. తిండి గింజలతో సహా బట్టలు తదితర వస్తువులు వర్షానికి తడిసి ముద్దయ్యాయి. ఆదివాసీ గిరిజనులు తుఫాన్ ధాటికి సర్వం కోల్పోయారు. ప్రభుత్వం తక్షణమే



స్పందించి నష్టపోయిన గిరిజన కుటుంబాలకు ఆర్థిక సహాయంతో పాటు నివాస గృహాన్ని మంజూరు చేసి ఆదుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం క్షతగాత్రులను అధికారులతో కలిసి పరామర్శించారు. తుఫాన్ ధాటికి గురైన కుటుంబాల పరిస్థితులను చూసి చలించారు. అర్ధరాత్రి కుండపోత వర్షం కురవడంతో ఇళ్లు కోల్పోయిన చంటి పిల్లలతో గిరిజనులు బిక్కుబిక్కు మంటూ ఆందోళన చెందారు. గాఢ నిద్రలోనే ఉన్న సమయంలో భారీ వర్షం రావడంతో ఇంట్లో నిద్రిస్తున్న వారిపై పైకప్పు కూలి బొజ్జలగూడెం గ్రామ పంచాయతీ గుమస్తాకి చెయ్యి విరిగింది. హృదయ విదారకమైన సంఘటనలను చూసి చలించిన ఆమె తన వంతు సాయం అందించారు. సంబంధిత ఉన్నతాధికారులు చొరవ తీసుకొని 20 కుటుంబాలు సర్వం కోల్పోయిన గిరిజనులను తక్షణమే ఆదుకోవాలని కోరారు.

## తడిసిన మిర్చి పంటను పరిశీలించిన బీజేపీ నాయకులు

జూలూరుపాడు, మార్చి 19 - (ప్రభాతవార్త):



మండలంలో అకాల వర్షాల వల్ల కల్లాల్లో తడిసిన మిర్చి పంటని బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ పరిశీలించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ 2014 నుంచి రైతులకు అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు గాని ఎటువంటి నష్టపరిహారం ఒక్క నయాపైసా కూడా ఇవ్వలేదని, రాష్ట్ర వ్యాప్తంగా గత ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వల్ల రాష్ట్రంలో మొక్కజొన్న, మిర్చి, కూరగాయలు, పండ్ల తోటలు దెబ్బతిన్నాయని, చేతికొచ్చిన పంట కళ్లముందే పాడవుతుంటే రైతులు లబోదిబోమంటుంటే కేసీఆర్ మాత్రం తన బిడ్డ కవిత లిక్కర్ స్కాంలో ఇరుక్కుంటే తన బిడ్డ కోసం మంత్రులను ఢిల్లీకి పంపించారని, తన బిడద కేసు కోసం మంత్రివర్గ సమావేశాలు ఏర్పాటు చేసి సమీక్షించారని, కానీ రైతుల కోసం వర్షాలు పడుతుంటే సమీక్షించలేదని అన్నారు. రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయలేదని, కేంద్ర ప్రభుత్వం మోడీ రైతుల కోసం అతివృష్టి, అనావృష్టి వల్ల నష్టపోతే నష్టపరిహారం కోసం ఫసల్ బీమా పథకం చేపడితే ఈ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయకపోవడం వల్ల రాష్ట్రంలో పంటకు నష్టపరిహారం రావడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సున్నా రమేష్, మాదినేని సతీష్, సిరిపురపు ప్రసాద్, మోత్కూరి నాగేశ్వరరావు, సిరిపురపు పుల్లారావు, గోపాల్‌రావు, సత్యనారాయణ, వందనపు సుబ్బు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లు స్వరాజ్యం వర్ధంతి

చండ్రుగొండ, మార్చి 19 - (ప్రభాతవార్త):



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు సీపీఎం కేంద్ర కమిటీ సభ్యురాలు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఐలూరి రాంరెడ్డి మాట్లాడుతూ... ఆమె ఆశయాలు కోసం పోరాటం చేయాలని కార్యకర్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పెద్దిని వేణు, రామడుగు వెంకటాచారి, పార్టీ నాయకులు చల్లపల్లి రాజా, చింతల భూపాల, పోట్రు వీరభద్రం, ఉప్పతల గోపాల్, నరసింహారావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పదవ తరగతి ప్రశ్నాపత్రాలు

జూలూరుపాడు, మార్చి 19 - (ప్రభాతవార్త):

వచ్చేనెల 3వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరగనున్న పదో తరగతి పరీక్షల సెట్ వన్ పరీక్ష పత్రాలు ఆదివారం వచ్చాయి. వాటిని పోలీస్ స్టేషన్‌లో భద్రపర్చినట్లు మండల విద్యాధికారి గుగులోత్ వెంకట్ తెలిపారు. కస్టోడియన్లు బాబులాల్, సంపత్ పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్లు నరసింహారావు, సంజీవరావు, జూలూరు పాడు హైస్కూల్ ఇంచార్జి హెచ్ఎం రామిశెట్టి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## మైనార్టీలు ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కొత్తగూడెం, మార్చి 19 - (ప్రభాతవార్త):



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకాన్ని జిల్లాలో ఉన్న మైనార్టీలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ఆరోగ్యశ్రీ పథకానికి అనుసంధానం చేయడం జరిగిందని అన్నారు. ఈ ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు ద్వారా తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం చేయించుకునే అవకాశం ఉన్నందున జిల్లాలో ఉన్న మైనార్టీలు తమ తెల్ల రేషన్‌కార్డు, ఆధార్ కార్డులతో సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్లలో, ప్రభుత్వ ఆస్పత్రుల్లో వివరాలను ఈనెల 31వ తేదీలోపు వెంటనే ఆన్‌లైన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు.

## పంటనష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

లక్ష్మీదేవిపల్లి, మార్చి 19 - (ప్రభాతవార్త):



మూడు రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షాలతో రైతులు వేసిన పంటలు తీవ్రంగా నష్టానికి గురైనాయని తక్షణమే రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని లక్ష్మీదేవిపల్లి జెడ్పీటీసీ వసంతక్క ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యం మూలంగా రైతులు ఎంతో ఆశతో వేసుకున్న పంటలు మొక్కజొన్న, మిర్చి, కూరగాయల పంటలు, యాసంగి వరి పంట వర్షపు నీటిలో మునిగిపోవడంతో రైతు మనోధైర్యాన్ని కోల్పోయి దివాలా తీసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రైతులు ప్రైవేట్ వ్యాపారస్తుల వద్ద పెట్టుబడులు తెచ్చి పంట ఉత్పత్తి కోసం కేటాయించడంతో పంట చేతికి వచ్చే సమయంలో భారీ వడగండ్ల వాన కురవడంతో నీటిలో మునిగిపోయిన పంటను చూసి రైతులు గుండెలు పగిలేలా రోధనకు గురవుతున్నారని, ఈ సందర్భంగా తమకు చేయూత కోసం ఎదురుచూస్తున్నారని, రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వమే సహాయ సహకారాలు అందించాలని అన్నారు. వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

## పంచాయతీ రోడ్డు కబ్జా విషయంలో మొదలైన బెదిరింపులు

- గుర్తు తెలియని వ్యక్తులు బెదిరించారంటున్న గోపాల్‌రావు

లక్ష్మీదేవిపల్లి, మార్చి 19 - (ప్రభాతవార్త):



మండలంలోని చాతకొండ పంచాయతీ డ్రైవర్స్ కాలనీ దర్గా వద్ద పంచాయతీ రోడున ఆక్రమణ విషయంలో గుర్తు తెలియని వ్యక్తులు తనను బెదిరించారని వీరమనేని గోపాల్‌రావు లక్ష్మీదేవిపల్లి పోలీసులను ఆశ్రయించారు. ఈ విషయానికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... పొనుగోటి వెంకటేశ్వరరావు అనే వ్యక్తి పంచాయతీ రోడ్డు ఆక్రమించి గోడ కట్టడాన్ని గ్రామస్తులు అడ్డుకున్నారు. కాగా శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు తన ఇంటికి వచ్చి పొనుగోటి వెంకటేశ్వరరావు కడుతున్న గోడ విషయంలో సరైన పరిష్కారం చేసి అతనికి న్యాయం జరిగేలా చూడాలని లేకపోతే తన సంగతి చూస్తామంటూ బెదిరించి వెళ్లినట్లు తెలిపారు. తనకు వారితో ప్రాణాపాయం ఉందని, పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. కాగా ఇదే విషయమై గ్రామస్తులు మాట్లాడుతూ... అక్రమంగా పంచాయతీ రోడ్డును కబ్జా చేయడం తప్పని తెలిసి కూడా గోడ నిర్మాణం చేపట్టిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

పాల్వంచ, మార్చి 19 - (ప్రభాతవార్త):



పాల్వంచ మండల పరిధిలోని పెద్దమ్మగుడి సమీపంలోని సాయి దుర్గ ఫంక్షన్ హాల్‌లో బూర్గంపాడు మండల పరిధిలోని మోరంపల్లి బంజర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు అపూర్వ సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని గత స్మృతులను నెమరువేసుకుంటూ నేటి సమాజంలో ఎవరెవరు ఏ వృత్తిలో ఉన్నారు అనే విషయాలను పంచుకున్నారు. అందరూ కలిసి ఈ విధంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. 2008 మోరంపల్లి బంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, సత్య, ప్రసాద్, వీరన్న, ప్రదీప్, అబ్దుల్లా, సంపత్, జోషి, నాని శ్రీ, విజయకుమారి, నవ్య, అర్చన తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు వెంటనే రాజీనామాలు చేయాలి




పాల్వంచ, మార్చి 19 - (ప్రభాతవార్త): టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు టీఎస్‌పీఎస్సీ లో ప్రశ్నాపత్రాల లీకేజీ కారణమైన అసమర్ధ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు రాజీనామా చేయాలని పాల్వంచ అంబేద్కర్ సెంటర్‌లో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. తెలంగాణ ఉద్యోగ అభ్యర్థుల జీవితాలతో ఆటలాడిన కేసీఆర్, కేటీఆర్‌లు తమ పదవులను రాజీనామా చేయాలని, ఒక వ్యక్తి తప్పు చేస్తే వ్యవస్థ తప్పు చేసినట్లా, నాకేం సంబంధం అని నిర్లక్ష్యంగా మాట్లాడిన కేటీఆర్ మరీ నీకు ఎం సంబంధం లేనప్పుడు విద్యాశాఖా మంత్రితో మాట్లాడించాల్సింది పోయి అన్ని నాకే తెలుసు అనే అహంభావంతో మీడియా ముందుకు ఎందుకు వచ్చావని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ప్రశ్నాపత్రాల లీకేజీ, ఇంటర్ బోర్డు తప్పిదాల వల్ల చనిపోయిన విద్యార్థులు, సింగరేణి పరీక్షల్లో అవకతవకలు ఇవన్నీ మీ కనుసైగల్లో జరిగినవి నిజం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర సాధన పేరు చెప్పి కేసీఆర్ అమాయకులను బలి తీసుకుంటే భవిష్యత్తు మీద ఎన్నో ఆశలు పెట్టుకొని ప్రభుత్వ కొలువు కోసం వేచి చూస్తున్న నిరుద్యోగుల ఉసురు కేటీఆర్ తీస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, బొమ్మిడి మల్లికార్జున్, జలీల్, చారీ, చాంద్‌పాషా, ఆంతోటి పాల్, రాయల శాంతయనఓయ, పైడిపల్లి మనోహర్‌రావు, వీరయ్య చౌదరి, బద్ది కిషోర్, కొండం వెంకన్న గౌడ్, భూక్యా రాములు నాయక్, రాము నాయక్, చంద్రగిరి సత్యనారాయణ, శెట్టిపల్లి వెంకట్, వానపాకుల రాంబాబు, షఫీ, భానుతేజ, మల్లం వెంకన్న, చాప రాములు, బాలు నాయక్, సేవాలాల్, రావూఫ్ తదితరులు పాల్గొన్నారు.




## శ్రీనివాసగిరి వెంకటేశ్వరస్వామి గుట్టపై ప్రత్యేక పూజలు

పాల్వంచ, మార్చి 19 - (ప్రభాతవార్త):



పట్టణంలోని శ్రీనివాసకాలనీలో ప్రసిద్ధి చెందిన శ్రీనివాసగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం (గుట్ట)లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా గుట్టపైన ఆదివారం మహా పూర్ణాహుతి, చక్రస్నానం, మహాదాశీర్వచనం లాంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు తోలేటి నగేష్‌కుమార్ శర్మ, ఆరుట్ల ఫణిరాజాచార్యులు ఆధ్వర్యంలో పూజలు చేశారు.

## అకాల వర్షానికి కుదేలైన రైతు

ఇల్లెందు రూరల్, మార్చి 19 - (ప్రభాతవార్త):



ఇల్లెందు పరిసర ప్రాంతాల్లో గిరిజనులు ఎక్కువగానే పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రకృతి వైపరిత్యం వల్ల ఎంతో మంది రైతులు తాము వేసుకున్న మొక్కజొన్న పంట గులాబన తుఫాన్ ధాటికి రైతు తీవ్రంగా నష్టపోయారు. ఎన్నో రకాలుగా సాగు చేస్తున్నటువంటి రబీ పంట ఈ ఆదివారం కురిసిన భారీ వర్షానికి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఒక్కొక్క రైతు రెండు నుంచి మూడు లక్షల వరకు పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేస్తున్నారు. కోతకు వచ్చే సమయానికి అకాల వర్షం పంట మొత్తాన్ని నాశనం చేసిందంటూ రైతులు ఆవేదన చెందుతున్నారు. ఓ రైతు తమ వ్యవసాయం వచ్చినటువంటి పంటను తీసుకెళ్లి విక్రయించి తన కుమారైన వివాహం చేద్దామని అనుకున్నాడు. వరుణుడు ధాటికి పంట తీవ్రంగా నష్టపర్చింది. ఆ రైతు ఎంతో మనోవేదనకు గురై తన కూతురి పెళ్లి చెయ్యలేనని ఎంతో మనోవేదనకు గురై పొలంనే సొమ్మసిల్లిపోయాడు. ఆ కుటుంబానికి ఎవరు ఆసరా ఏంటి కుటుంబానికి పెద్ద దిక్కు అయినటువంటి తన తండ్రి దుఃఖ సముద్రంలో మునిగిపోయాడు. చివరకు వరుణుడు దాటికి ఆ రైతు కుటుంబానికి తీవ్రంగా నష్టం వాటిల్లింది. ప్రకృతి రైతు కుటుంబాలకు ఈ విధంగా నష్టాలకు గురి చేస్తుంది.

## కేటీఆర్ తక్షణమే రాజీనామా చేయాలి

**- కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం**

జూలూరుపాడు, మార్చి 19 - (ప్రభాతవార్త):



టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ వ్యవహారంలో కేటీఆర్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని వైరా నియోజకవర్గ టీపీసీసీ మెంబర్ ధరావత్ రామ్మూర్తి నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని పాపకొల్లు క్రాస్‌రోడ్ వద్ద మాలోత్ మంగీలాల్ నాయక్ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడినడ పిలుపు మేరకు మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. దోషులను కఠినంగా శిక్షించాలని, నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ అసమర్ధపాలనలో ఎవరు బాగుపడలేదని, గత ఎనిమిది సంవత్సరాల నుంచి ఏ ఒక్క ఉద్యోగ ప్రకటన ఇవ్వకపోగా ఎట్టకేలక ఇచ్చినట్టే ఇచ్చి ఇలా విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో నున్నా కృష్ణయ్య, నవీన్ రాథోడ్, గోను రామారావు, వాంకుడోత్ కిషన్ నాయక్, కొలిపాక శ్రీనివాసరావు, గుగులోత్ శ్రీనివాసరావు, బానోత్ మంగు నాయక్, కొమ్ము రవి, గుగులోత్ శ్రీను నాయక్‌లు పాల్గొన్నారు.

## లీకేజీపై సీబీఐ లేదాసిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

**- టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌ను బాధ్యతల నుంచి తొలగించాలి**

**- కేటీఆర్‌ను మంత్రి పదవి నుంచి తొలగించాలి**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**


చుంచుపల్లి, మార్చి 19 - (ప్రభాతవార్త):



ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలో టీఎస్పీఎస్సీ చైర్మన్‌తో పాటు కమిటీ సభ్యులను తొలగించి కేసును సీబీఐకి లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పెనుబల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళనతో పాటు నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు తమ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. లీకేజీ విషయంలో సీఎం కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదని, రాజకీయనేతలను పబ్లిక్ సర్వీస్ కమిషన్ మెంబర్లుగా ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. పేపర్ లీకేజీకి సంబంధించి విచారణ జరుగుతుండగా కేటీఆర్ ఈ కేసులో దోషులు ఇదనదరే అని ఎట్లా తేల్చారని, విచారణ అధికారులను ప్రభావితం చేసేందుకు కేటీఆర్ ఇలా అంటున్నారని ఆరోపించారు. ఆయనను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెబ్బా కృష్ణ, సురేష్, చెర్రీ, సందీప్, కనకయ్య, వంశీలు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు 13 దుక్కిటెడ్లు మృతి

ఆళ్లపల్లి (ప్రభాతవార్త):



మండల కేంద్రంలో అకాల వర్షానికి రైతులకు సంబంధించిన దుక్కు ఎడ్లు సింగారం గ్రామంలో 8 దుక్క ఎడ్లు ,సంధిబందం గ్రామాలలో ఐదు గోవులు పిడుగు పడి చనిపోయాయి. చనిపోయిన 13 దుక్కుఎడ్లు విలువ రూ. 4,50,000 ఉంటుందని గ్రామస్తులు అంటున్నారు. దుక్కు దున్నే ఎద్దులపై ప్రకృతి కన్నెర్ర చేయడంతో ఏం చేయలేని పరిస్థితిలో ఆవేదన చెందుతున్నారు. తక్షణమే ప్రభుత్వం పిడుగు పాటుకు చనిపోయిన దుక్కు ఎడ్ల రైతులను ఆదుకోవాలని, రైతులతో ఎలాంటి రూపాయి కట్టించుకోకుండా మళ్ళీ ప్రభుత్వం ఆ రైతులకు దుక్కు ఎడ్లను కొనియాలని వారు కోరుతూ బోరున విలపించసాగారు.

## రాములోరిని దర్శించుకున్న పాల్వంచ డీఎస్పీ

పాల్వంచ, మార్చి 19 - (ప్రభాతవార్త):



పట్టణంలోని శాస్త్రీ రోడ్‌లో ఉన్న దశావతారాల శ్రీ సీతారాముల వారిని పాల్వంచ డీఎస్పీ ఎన్. వెంకటేష్ దర్శించుకున్నారు. ఆలయ ఈవో రజనీకుమారి, పెద్దమ్మతల్లి మాజీ చైర్మన్ మహిపతి రామలింగం, వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాస్, దోమల కిషోర్ దేవాలయానికి రాగా ఆలయ వేద పండితులు గోపాలాచార్యులు, శ్రీనివాసాచార్యులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. గోత్రనామార్చన పూజలు చేశారు. దశావతారములు గల గుడిని తాను ఇంత వరకు ఎక్కడా చూడలేదని, గుడి చాలా బాగుందని డీఎస్పీ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది శివ, నర్సమ్మ ఉన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ప్రశ్నాపత్రాలు

చంద్రుగొండ, మార్చి 19 - (ప్రభాతవార్త):

వచ్చే నెల 3వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల మొదటి సెట్ ప్రశ్నా పత్రాలు ఆదివారం చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌లో భద్రపర్చారు. స్థానిక ఎస్సై విజయలక్ష్మీ, ఎంఈవో సత్తెనపల్లి సత్యనారాయణ, చీఫ్ సూపరింటెండెంట్‌లు దుర్గాప్రసాద్, నారాయణ, డిపార్ట్‌మెంట్ అధికారి లఘపతి, విజయ్‌లు పాల్గొన్నారు.



# అకాల వర్షంతో నేలమట్టమైన పొగాకు

**- ప్రభుత్వమే ఆదుకోవాలని**

**అన్నదాతలు వేడుకుంటున్నారు**

*చంద్రుగొండ, మార్చి 19 - ప్రభాతవార్త:* గత మూడు రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షాలకు మండలంలోని వివిధ పంటలతో పాటు పొగాకు రైతులు పూర్తిగా నష్టపోయారు. చంద్రుగొండ మండలం ఇమ్మడి రామయ్య బంజర్ గ్రామానికి చెందిన పలువురు రైతులు గ్రామం ఆనుకొని ఉన్న వ్యవసాయ భూముల్లో పత్తి, మొక్కజొన్న, పెసర, జొన్న లాంటి పంటలు గతంలో సాగు చేసుకుంటూ వారి కుటుంబాలను పోషించుకుంటున్నారు. రాను రాను మండలంలో కోతులు తాకిడి ఎక్కువై వాటిని నివారణ చేయలేక వాటి దాడులు తట్టుకోలేక రైతులు పొగాకు సాగువైపు మొగ్గు చూపుతున్నారు. అందులోనే భాగంగా ఈ ఏడాది కూడా సుమారు వంద ఎకరాలకు పైగా సాగు చేశారు. ఒక్కో ఎకరానికి లక్ష రూపాయలకు పైగా పెట్టుబడి పెడుతున్నట్లు రైతులు తెలిపారు. పొగాకు పాకానికి వచ్చిన తర్వాత అదే వ్యవసాయభూమిలోనే పందుర్లు ఏర్పాటు చేసి వాటికి పొగాకు బేరాలను వేలాడుతీస్తూ ఆరబెడుతుంటారు. ఆరిన అనంతరం ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ అమ్ముకుంటారు. ఆ క్రమంలోనే గత వారం రోజుల క్రితం పొగాకును కోసి ఆరబెట్టిన పొగాకు శనివారం రాత్రి, ఆదివారం ఉదయం ఈదురు గాలులతో కురిసిన వర్షానికి పందిర్లు అన్ని నేలమట్టమయ్యాయి. మరో నెలలో పెట్టుబడి పోయి లక్షల్లో లాభాలు వస్తాన్న ఆశతో ఉన్న రైతుల ఆశలపై అకాల వర్షం నీరు చల్లిందని ఆదివారం అటువైపు వెళ్లిన ప్రభాతవార్త రిపోర్టర్ ముందు అన్నదాతుల తమ కష్టాలను వెళ్లబోసుకున్నారు. కోతుల నుంచి కాపాడుకునేందుకు పొగాకు సాగు చేస్తే ప్రకృతి పగబడటంతో పూర్తిగా ఈ ఏడాది గత సంవత్సరం కంటే పొగాకు ఎకరానికి పది నుంచి 15 పుట్టు అవుతుందని ఆశతో ఉంటే ఈ వర్షం వల్ల సగానికి సగం దిగుమతి వస్తుం దని తెలిపారు. ప్రభుత్వ మే తమని ఆదుకోవాలని అన్నదాతలు వేడుకుంటున్నారు. సాగు చేసిన రైతులు తోట వెంకటేశ్వర్లు ఎర్రబోయిన నరేష్ కుక్కల నరసింహారావు, చల్ల లక్ష్మయ్య, పోట్రు సత్యం, సిద్దుల ఏసోబు, ఇమ్మడి రాకేష్, తోట ప్రసాద్, రాజబోయిన రమేష్, ధరావత్ బాబు, కంపసాటి శ్రీను, జువాది చిన్న వెంకటేశ్వర్లు, జవాది శివయ్యతో పాటు పలువురు రైతులు ఉన్నారు.









**- అకాల వర్షంతో అందరూ నష్టపోయారు : పొగాకు రైతు**

గత మూడు రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షాలతో మండలంలో పొగాకు సాగు చేస్తున్న రైతులు తీవ్రంగా నష్టపోయారు. మిర్చి తోటలకు లాగానే ఎకరానికి లక్ష రూపాయల వరకు పెట్టుబడి వస్తుందన్నారు. ఎకరానికి 10 నుంచి 15 పుట్లు దిగుమతి వస్తుంది అన్నారు. ఒక్కో పట్టుకు రూ.20 వేల వస్తుందని, అలాంటిది ఈ అకాల వర్షాలకు పొగాకు తడవటంతో పాటు బేరలన్నీ నేలమట్టం అవడంతో మరి ముఖనయంగా ఆకులపై ఉన్న మడ్డి తగ్గడంతో ధర కూడా తక్కువ పడుతుందన్నారు. పొగాకును కోసి ఆరబెట్టి వరకు తగడకుంటే మంచి దిగుమతితో పాటు ఎక్కువ ధర కూడా వస్తుందని అన్నారు. అకాల వర్షంతో అంతా నష్టపోయాం అన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నాడు.

# ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య

**- చికిత్స పొందుతూ వ్యక్తి మృతి**

**- కేసు నమోదు చేసిన వన్‌టౌన్ పోలీసులు**

*కొత్తగూడెం క్రైం, మార్చి 19 - ప్రభాతవార్త:* తన వివాహేర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భార్య తన ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన సంఘటన ఆదివారం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని సన్యాసిబస్తీలో చోటు చేసుకుంది. సభ్యసమాజం సిగ్గుపడేలా కట్టుకున్న భర్తనే కడతేర్చింది ఓ భార్య. తాళి కట్టినవాడు నచ్చక మరొకడితో ప్రేమలో పడింది. ఇది తెలిసిన భర్త అడ్డుకోవడంతో రెండేళ్ల నుంచి వేరువేరుగా ఉంటున్నారు. ఇదే విషయంపై తరచూ గొడవలు జరుగుతుండటంతో ఇక ఈ సమస్యకు చెక్ పెట్టాలని అనుకున్నారో ఏమో కానీ మొత్తానికి ఓ వ్యక్తి ప్రాణాలు మాత్రం తీసేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు వన్‌టౌన్ ఎస్సై విజయ కథనం ప్రకారం ఇలా ఉన్నాయి... మున్సిపాలిటీ పరిధిలోని సన్యాసి బస్తీకి చెందిన ప్రవీన్ (35), లావణ్యలు గత ఐదేళ్ల క్రితం వివాహం చేసుకున్నారు. అప్పటి నుంచి మూడేళ్ల వరకు వారి సంసారం సాఫీగా సాగింది. అయితే ఏం జరిగిందో ఏమో తెలియదు కానీ మూడేళ్ల తరువాత నుంచి భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేది. అయితే లావణ్య అదే బస్తీకి చెందిన సుమంత్ అనే యువకుడితో వివాహేతర సంబంధం ఉన్నట్లు తెలిసింది. ఈ విషయంపైనే తరచూ గొడవలు జరిగేవి. అయితే వారికి పిల్లలు లేరు. ఆదివారం ఉదయం భార్య లావణ్య, తన ప్రియుడు సుమంత్‌తో కలిసి తన భర్త ప్రవీన్‌ను రాడ్, నాపరాయితో కొట్టారు. అయితే ఇదంతా ఇంట్లో జరిగింది. చివరికి భార్య లావణ్య తన భర్త ప్రవీణ్‌ను ఈడ్చుకొని వచ్చి రోడ్డుపై పడేసింది. గాయాలతో కేకలు వేస్తున్న ప్రవీణ్‌ను చూసిన చుట్టుపక్కల వారు, కుటుంబ సభ్యులు వెంటనే కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం ప్రవీణ్ మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు లావణ్య, ఆమె ప్రియుడు సుమంత్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.





## ఎంపీజే ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభం

*చంద్రుగొండ, మార్చి 19 - ప్రభాతవార్త:*



మండలంలోని ప్రతిభ విద్యాలయంలో ఎంపీజే ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని ఎస్సై విజయలక్ష్మీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మహిళలు ఈ ఉచిత కుట్టు శిక్షనా తరగతులను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా కుటుంబానికి చేయూతనివ్వాలని అన్నారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడాలని అన్నారు. ఎంపీజే స్టేట్ జనరల్ సెక్రటరీ సలీముల్ హిందీ, ఖాసీం, యూసుఫ్ ఖాన్, స్కూల్ కరస్పాండెంట్ బాబా, మజీద్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ అహ్మద్, పర్వీనన, బాబీ, షహానా షజ్జు, షబ్బీర్ మహిళలు పాల్గొన్నారు.

## రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన మాలమహానాడు నాయకులు

*చుంచుపల్లి, మార్చి 19 - ప్రభాతవార్త:*



మండలంలోని రుద్రంపూర్ పంచాయతీ మాలవమానాడు జిల్లా యూత్ నాయకుడు గుంట రాజశేఖర్ తండ్రి గుంట రాంచందర్ ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా ఆదివారం జరిగిన దశదిన కర్మలలో మాలవమానాడు నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. జిల్లా అద్యక్షుడు పూల రవీందర్, జకునకల సుందర్, శేషాద్రి వినోద్, కుంచె లావణ్య, గందం కల్పన, రాంచందర్, ఓదెలు, సల్లం శంకర్, రమేష్, ఉమేష్‌లు ఉన్నారు.

## నిధుల మంజూరిపై జడ్పీ చైర్‌ఫర్సన్‌కు కృతజ్ఞతలు

*పలిమెల(కాటారం), మార్చి 19, ప్రభాతవార్త*

పలిమెల గ్రామ పంచాయతీ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన జడ్పీ చైర్‌ఫర్సన్ జక్కు హర్షిణీ-రాకేష్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలత-తిరుపతి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి ఆదివారం ప్రకటించారు. పలిమెల గ్రామ పంచాయతీ పరిధిలోని అప్పాజీపేట, బోడాయిగూడెం గ్రామాల్లోని సీసీ రోడ్లను మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.20లక్షల అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పట్టు మధు, జయశంకర్ భూపాలపల్లి జడ్పీ చైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్‌లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ముమ్మందు పలిమెల మండలంలోని గ్రామాల అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేసి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని కోరినట్లు తెలిపారు.

## ప్రజా సమస్యలపై కేబినెట్లో చర్చ ఎప్పుడు

**బిజెపి జిల్లా కార్యదర్శి మాచర్ల**

*భీవదేవరపల్లి ప్రభాతవార్త మార్చి:*

రాష్ట్రంలోని ప్రజా సమస్యలపై కేబినెట్లో చర్చ ఎప్పుడు జరుగుతుందని బిజెపి జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా నిరుధ్యోగులకు నోటిఫికేషన్ల లీకేజీతో వారి ఆశలు నీరు కారాయని అన్నారు. లిక్కర్ స్కాంలో కవిత కోసం రాష్ట్రంలోని ఎంపిలు మంత్రులు జబ్బలు చర్చుకుంటున్నారని నిరుధ్యోగుల జీవితాల విషయంలో ఎవ్వరూ మాట్లాడక పోవడం భాధాకరం అన్నారు.




## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి చెక్కులను భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య చేతులమీదుగా లబ్ధిదారులకు ఆదివారం అందించారు. దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 56 మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1,00,116ల చొప్పున రూ.రూ.56,06,496ల చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొదెం వీరయ్య మాట్లాడుతూ .. ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకం ద్వారా అందించే ఈ నగదును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కే.చంద్రశేఖర్, డీటీ ప్రతాప్, ఆర్.ఐలు ఆదినారాయణ, లక్ష్మయ్య, ఎంపీపీ రేసులక్ష్మి, లక్ష్మీనగరం గ్రామపంచాయతీ సర్పంచ్ సరియం రాజమ్మ, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేటిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



టీపీసీసీ పిలుపుమేరకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆదేశాల మేరకు టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీక్‌పై దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి కేటిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మండల పరిధిలోని ములకపాడు క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం కేటిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన అనంతరం ఆ పార్టీ మండల అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన అధ్వానంగా మారిందని, ఎన్నో సంవత్సరాలుగా నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ కష్టపడి చదివి ఉద్యోగ నియామకాల కోసం పరీక్షలు రాస్తే ప్రభుత్వం పేపర్ లీకేజీలు చేసి వారి ఆశలపై నీళ్ళు చల్లిందని ఆయన దుయ్యబట్టారు. కేటిఆర్ అవినీతి, అడ్డగోలు పరిపాలన, కుటుంబసభ్యులు ఉద్యోగాలను అమ్ముకుని యువత పొట్టగొట్టి కోట్లు సంపాదిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆ పార్టీ నాయకులు బైరెడ్డి సీతారామారావు, సీరపు అప్పలరెడ్డి, పిలకా వెంకటరమణారెడ్డి, నారాయణమూర్తి, దర్శి సాంబశివరావు, లంకా రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అఖిలభారత మానవ హక్కుల సంఘ అంతర్జాతీయ అవగాహన సదస్సు

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*

అఖిల భారత మానవ హక్కుల అసోసియేషన్ యొక్క 36వ అంతర్జాతీయ సదస్సు భద్రాచలంలో 20వ తేదీన స్థానిక కేక్ ఫంక్షన్ హాల్ నందు సోమవారం ఉదయం 10 గంటలకు జరగనున్నది. ఈ కార్యక్రమంకు విశిష్ట అతిథిగా మాజీ చైర్మన్, స్టేట్ హ్యూమన్ రైట్స్ కమీషన్ జస్టిస్ జి.చంద్రయ్య, ముఖ్యఅతిథిగా పరితోష్‌పంకజ్ ఐపీఎస్, గౌరవ అతిథిలుగు పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం అధ్యక్షులు రేగా కాంతారావు, ఏఐహెచ్ఆర్ఏ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎం.యు.దువా, తెలంగాణ కోఆర్డినేటర్లు పి.రవికుమార్, ఐ.శ్రీనివాస్ గౌడ్, ముఖ్య వక్త సీనియర్ అడ్వకేట్ హైకోర్టు(టీఎస్, ఏపీ) జయంతి శేఖర్,(ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ డి.స్వర్ నరాజ్, కే.పోషన్‌కుమార్ పాల్గొంటున్నారని మల్లా సత్యనారాయణ హైకోర్టు అడ్వకేట్ తెలియజేశారు.

# పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*



టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజ్ వ్యవహారంపై టీపీసీసీ పిలుపు మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు రోడ్డు పై బైఠాయించారు. అనంతరం మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా భద్రాచల శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య పాల్గొని, మాట్లాడుతూ.. రాష్ట్రంలో పాలన అధ్వాన్నంగా మారిందని, ఉద్యోగాల కోసం ఉమ్మడి రాష్ట్రంలో సరైన న్యాయం జరగడం లేదని దశాబ్దాల పాటు యువత పోరాటం చేశారని, జీవితాలను త్యాగం చేసి ఉద్యమిస్తే తల్లి సోనియమ్మ రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. కానీ కేసీఆర్, కేటీఆర్ పాలనలో తెలంగాణలో ఉద్యోగ నియామకాలు అపహాస్యంగా పరిణమించాయని, ఉద్యోగ నియామకాల్లో అడ్డగోలు అవినీతి, డబ్బులకు ఉద్యోగాలను అమ్ముకుంటున్నారని, తాజాగా టీఎస్‌పీఎస్సీ టౌన్ ప్లానింగ్ పరీక్ష పత్రాల లీక్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని, కేటీఆర్ అవినీతి అడ్డగోలు పాలన, కుటుంబ సభ్యులు ఉద్యోగాలను అమ్ముకుని యువత పొట్టగొట్టి కోట్లు సంపాదిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బలుసు నాగసతీష్, ఎంఎ జెలిల్, చెంచు సుబరావు, సరేళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రతి యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల సుధీర్, కొత్త మహేష్, కొత్త హరీష్, రాంప్రసాద్, పులిదిండి సాగర్, మగపు రాజు, మహిళా కాంగ్రెస్ నాయకులు వసంతాల రాజేశ్వరి, పందాల సరిత, ఒంపోలు దేవకి, ప్రజాసంఘాల నాయకులు అల్లాడి పౌల్‌రాజ్, తోకల ప్రసాద్, కోటా రవికుమార్ పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌ను గెలిపిస్తాయి


*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



బీడు పడిన తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చిన అపర భగీరథుడు ముఖ్యమంత్రి కేసిఆర్ అని, రానున్న ఎన్నికల్లో హ్యాట్రిక్ కొట్టి మరలా ముఖ్యమంత్రిగా కేసిఆర్ అవ్వడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కణితి రాముడు అన్నారు. ఆదివారం లక్ష్మీనగరంలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో కణితి రాముడు మాట్లాడుతూ .. తెలంగాణలో సంక్షేమ అభివృద్ధి పథకాలు ఇంటింటికి అందాయని, మిషన్ భగీరథ ద్వారా మంచినీటి కష్టాలు తొలిగాయని, రైతు బంధుతో రైతులను ఆదుకున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రమేనని, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి పథకాలు ఎంతో మంది పేద ఆడబిడ్డల పాలిట వరంగా మారాయని ఆయన అన్నారు. తెలంగాణలో ఉన్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని, ఈ పథకాలు అమలు ద్వారానే వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు గెలిపిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, ఎం.డి.జానిపాషా, సోడె తిరుపతిరావు, దామెర్ల శ్రీనివాసరావు, పొడితూరి నాగరాజు, పొడియం సుబ్బారావు, జిలకర గంగరాజు, రాము, చిన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయురాలికి ప్రశంసాపత్రం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న జెట్టి పద్మకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వారు ప్రశంసాపత్రాన్ని అందించారు. గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో శనివారం జరిగిన అడ్వాన్స్ ఇన్ మ్యాథమటిక్స్ అండ్ హిట్స్ అప్లికేషన్ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు పలు యూనివర్సిటీల నుండి అధ్యాపకులు హాజరవ్వగా అందులో జెట్టి పద్మ, యాక్టివ్ బేస్ లెర్నింగ్ ఇన్ సెకండరీ స్కూల్ లెవెల్ అనే అంశంపై ఇచ్చిన ప్రజంటేషన్‌కు నిర్వాహకులు ఆమెను అభినందిస్తూ ప్రశంసాపత్రాన్ని అభినందించారు. ఆ ప్రశంసాపత్రం అందుకోవడం పట్ల పలువురు ఉపాధ్యాయులు పద్మను అభినందించారు.

## భద్రాచలం రామాలయానికి సీలింగ్ ఫ్యాన్‌లు వితరణ

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి వచ్చే భక్తుల అవసరాల మేరకు బెక్కంటి చారిటబుల్ ట్రస్ట్, ఆట మరియు ఆకెళ్ల వెంకట సత్యప్రసాద్‌ల ఆధ్వర్యంలో ఆదివారం 8 సీలింగ్ ఫ్యాన్‌లను భద్రాచలం సీ.ఐ నాగరాజురెడ్డి సమక్షంలో బెక్కంటి శ్రీనివాసరావు దేవస్థాన ఈవో రమాదేవికి అందించారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి -టీపీటీఎఫ్

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*

ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల అన్ని రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) జిల్లా అధ్యక్షులు బుటారి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయంలో భద్రాచలం ప్రాంత, జిల్లా, రాష్ట్ర నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలో ఉపాధ్యాయుల వేతనాలు, నిబంధనల మేరకు 1వ తేదీన చెల్లించాల్సి ఉండగా ఒక్కో జిల్లాకు ఒక్కో తేదీన 17వ తేదీ వరకు చెల్లిస్తూ వస్తున్నారని, దీని వల్ల ఉపాధ్యాయులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, బ్యాంకు లోను ఇతర లోన్‌లు వాయిదాలు పెనాల్టీలతో, అధిక వడ్డీలతో చెల్లించాల్సిన వస్తుందని, జీపీఎఫ్‌లో లోన్‌లు పార్ట్ ఫైనల్ చెల్లింపులు ఐదు నుండి 10 నెలలు సమయం తీసుకుంటుందని ఈ నెల 31 లోపు ఉపాధ్యాయుల అన్ని పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ దర్పిని సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారి, జిల్లా ఉపాధ్యక్షులు తాటి సత్తిబాబు, జిల్లా కౌన్సిలర్‌లు పద్దం రాంబాబు, బోదేబోయిన కాంతారావులు పాల్గొన్నారు.



# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



పర్వతగిరి, మార్చి 19, ప్రభాతవార్త

శనివారం కురిసన అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బోంపెల్లి దేవేందర్‌రావు అన్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం గడ్డపారతండాలో దెబ్బతిన్న పలు పంటలను ఆదివారం ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షానికి మొక్కజొన్న మామిడి, అరటి, బొప్పాయి తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయని దీంతో రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పంటలు దెబ్బతిన్న రైతులకు ఇప్పటి వరకు సీఎం కేసిఆర్ ప్రభుత్వం నష్టపరిహారం అందించలేదని విచారం వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా సంబంధిత అధికారులతో ఆయా పంటల నష్టాలను అంచనా వేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించేలా చూడాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే రైతులు పడుతున్న అవస్థలను గుర్తించడం లేదని, గతంలో నష్టపోయిన రైతులకు ప్రస్తుతం నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## బిజెపి నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్‌కు ఘన స్వాగతం పలికిన నాయకులు

రాయపర్తి, మార్చి 19, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్‌కు బిజెపి మండల నాయకులు ఘన స్వాగతం పలికారు. మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించి మండలానికి విచ్చేసిన సందర్భంగా మండల నాయకులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు పలికారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్ మాట్లాడుతూ మండలంలో బిజెపి సిద్దాంతాల కోసం ప్రతిక్షణం నిరంతరం పోరాటే కార్యకర్తలు ఉన్నారనీ అదే స్పూర్తితో నేటి కార్యకర్తలు సిద్దాంతం కోసం పని చేస్తున్నారనీ అన్నారు. నియోజకవర్గంలో బిజెపి పార్టీ ఇంటింటికి విస్తరించే విధంగా నాయకులు పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ పాకనాటి దామోదర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వడ్లకొండ రవి, జిల్లా అధికార ప్రతినిధి గడ్డం నరేందర్, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె అనిల్, బిజెవైఎం నియోజకవర్గ కన్వీనర్ ఎనగందుల శ్రావణ్, తొర్రూరు పట్టణ అధ్యక్షులు పల్లె కుమార్, ఓబీసీ మండల అధ్యక్షుడు పెండ్యాల గణేష్, బిజెవైఎం తొర్రూరు మండల అధ్యక్షులు కాగు నవీన్, మండల ప్రధాన కార్యదర్శి నూక నవీన్ పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో గాయాలపాలైన కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు

రాయపర్తి, మార్చి 19, ప్రభాతవార్త



వీధి కుక్కల దాడిలో గాయాలైన కుటుంబాన్ని ఆదివారం బిజెపి పార్టీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్‌రెడ్డి(కేఎస్ఆర్) పరామర్శించారు. మండలంలోని కొండూరు గ్రామంలో వీధి కుక్కల దాడిలో ఒక కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు గాయపడగా వారిని బిజెపి నాయకులు పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి కుక్కల నివారణలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని, ఒకే కుటుంబంపై వీధి కుక్క దాడి చేసి రెండు రోజులు జరుగుతున్నా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు వడ్లకొండ రవి, నవీన్‌నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థులు సమ్మేళనం

రాయపర్తి, మార్చి 19, ప్రభాతవార్త

దాదాపు 18 సంవత్సరాల క్రిందట వారంతా కలిసి ఒకే పాఠశాలలో చదువుకున్నారు. తరువాత వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. ఆదివారం తిరిగి అదే పాఠశాలలో కలుసుకొని నాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకొని పంచుకున్నారు. దీంతో రాయపర్తి జడ్పీఎస్ఎస్ పాఠశాల ఆవరణం ఆనంద పరవశంతో నిండి. పాఠశాలలో 2004-2005 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు వారి ఆత్మీయ సమ్మేళనం అపూర్వంగా జరుపుకున్నారు. ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకుంటూ కుటుంబ సభ్యుల బాగోగులు తెలుసుకున్నారు. చదువుకున్న రోజుల్లోని జ్ఞాపకాలను పంచుకొని ఉబ్బితబ్బిపోయారు. అందరు కలిసి విందు భోజనాలు అరగించి గ్రూప్ ఫోటోలు దిగి కొత్త జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు. విద్యాబుద్దులు నేర్పిన గురువులు రమేష్, కృష్ణమూర్తి, భాస్కర్‌రావు, అంజివర్ధన్‌రెడ్డి, హరిగోపాల్, సత్యనారాయణ, ఉపేందర్‌రెడ్డి, రమాదేవి, జయశ్రీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గారే మహేందర్, గారే అనిల్, ఐత ప్రవీణ్, కుమారస్వామి, లావణ్య, లక్ష్మి, కవిత, రుక్మిణి, అనిత, సుమలత, అఫ్రిన్, రవీందర్, బిరెల్లి మహేందర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడుతున్న ప్రభుత్వం

పర్వతగిరి, మార్చి 19, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడుతుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్ అన్నారు. ఆదివారం పర్వతగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేపరు లీకేజీలతో విద్యార్థుల జీవితాలు ఆగమయాయయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని పాటించే హక్కు కేసిఆర్‌కు లేదన్నారు. తన కుటుంబం బాగు తప్ప రాష్ట్ర ప్రజలను పట్టించుకోవడంలో ముఖ్యమంత్రి విఫలమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అనిల్‌రావు, సొసైటి డైరెక్టర్ గంగాధర్‌రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు రామచందర్, యూత్ ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, ఎంపిటిసి బొట్ల మహేంద్రకుమార్, మండల కిసాన్ సెల్ నాయకులు సురేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చీఫ్‌విప్

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



ఇటీవల ప్రమాధవశాత్తు షార్టు సర్క్యూట్ జరిగే వడ్డెపల్లి ముదిరాజ్ విధికి చెందిన బలుసుకురి కొమురయ్య పెంకుటిల్లు దగ్ధం అవడంతో సమాచారం అందుకున్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ హుటాహుటిగా అక్కడికి అధికారం బృందంతో చేరుకొని వారికి భరోసా కల్పిస్తూ వీలైనంత త్వరగా ప్రభుత్వము నుండి అందాల్సిన సహాయాన్ని అందచే విధంగా కృషి చేస్తానని హామి ఇచ్చి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇమ్మడి రోహిత్ రాజు, మాజీ కార్పొరేటర్ కేశవబోయిన అరుణశ్రావణ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు మట్టపెల్లి రమేషన, సమ్మయ్య, డివిజన్ అధ్యక్షులు రామరాజు, ఆటో యూనియన్ నాయకులు బలుసుకురి రవీందర్, రెవిన్యూ డిపార్టుమెంట్ అధికారులు, సుబేదారి పోలీస్ సీఐ సుకుర్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అధికారులు

రాయపర్తి, మార్చి 19, ప్రభాతవార్త

అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను ఆదివారం మండల అధికారులు పరిశీలించారు. మండల కేంద్రంతో పాటు కొత్తూరు, పెరికేడ్ గ్రామాలలో దెబ్బతిన్న మొక్కజొన్న, మామిడి పంటలను మండల అధికారులు తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, మండల వ్యవసాయాధికారి గుమ్మడి వీరభద్రం పరిశీలించారు. మండలంలో



సుమారు 300 ఎకరాల మొక్కజొన్న, 40 ఎకరాల మామిడి తోటలలో పంట నష్టపరిహారం జరిగినట్లు తెలిపారు.

## పంటలను పరిశీలించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

పర్వతగిరి, మార్చి 19, ప్రభాతవార్త

శనివారం భారీగా కురిసన వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతుల క్షేత్రాలను మండలంలోని చింతనెక్కొండ గ్రామంలో ఎంఆర్వో కోమి, ఏవో ప్రశాంత్, ఏఈవో రాకేష్‌లతో పాటు గ్రామ సర్పంచ్ గటిక సుష్మ మహేష్‌లు పరిశీలించారు. గ్రామంలో సుమారు 600 ఎకరాల నుండి 700 ఎకరాల మొక్కజొన్న చేండ్లు నెలకొరగడం డ్యామేజ్ కావడం జరిగింది. రైతులను ఆదుకొని పంట నష్టపరిహారాన్ని అందజేయాలని కోరుతున్నారు.



# జిల్లాలోనే ప్రఖ్యాత క్షేత్రంగా సాయి మణికంఠ ఆలయం

## నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎంపీపీ జెల్లా

కట్టంగూర్,మార్చి 19 ప్రభాతవార్త

ప్రఖ్యాత పుణ్యస్థలాలు, ఆలయాలకు నెలవుగా పేరొందిన నల్లగొండ జిల్లాలో స్థానిక సాయి మణికంఠ స్వామి ఆలయం ప్రఖ్యాత పుణ్యక్షేత్రంగా బాసిల్లుతుందని కట్టంగూర్ ఎంపిపి, సాయి మణికంఠ దేవాలయ చైర్మన్ జెల్లా ముత్తిలింగయ్య పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీసాయి మణికంఠ దేవాలయంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన పాలకవర్గ సభ్యులతో ఆలయ ప్రతిష్ఠాపనకర్త, ప్రఖ్యాత అయ్యప్ప గురుస్వామి శ్రీవెంకటేశ్వర్లు వర్చువల్ పద్ధతిలో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిపి జెల్లా మాట్లాడుతూ ఆలయాల ద్వారా ఆధ్యాత్మికత పెంపొందు తుందని తద్వారా మానసిక ప్రశాంతత చేకూరడంతో పాటు భక్తి భావం వల్ల ప్రతి ఒక్కరిలో సత్ప్రవర్తన అలవడుతుందన్నారు. అందువల్ల సమాజం సుఖశాంతులతో





వర్ధిల్లుతుందన్నారు. మండలకేంద్రంలో పుష్కరకాలం క్రితమే సాయి మణికంఠ ఆలయ నిర్మాణం జరిగిందన్నారు. ఏటేటా ఈఆలయం ప్రఖ్యాత దేవాలయంగా ప్రాచుర్యం పొంది కోరిన కోరికలు తీర్చే దేవాలయంగా ప్రసిద్ధి చెందిందన్నారు. ఆలయ అభివృద్ధి కోసం భక్తులు సహకరించాలని కోరారు. ఆలయంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. నూతన కార్యవర్గం ఆలయ అభివృద్ధికి భక్తిశ్రద్ధలతో కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ గురుస్వాములు పూల గురుస్వామి,గాదగోని వెంకన్నగౌడ్, ఆలయ పూజారి కొటారు సత్యనారాయణశర్మ, కోశాధికారి గుడిపాటి శివప్రసాద్, కడవేరు మల్లికార్జున్, రాపోలు వెంకటేశ్వర్లు, జెల్లా అంజమ్మ, గద్దపాటి దానయ్య, మంగదుడ్ల శ్రీనివాస్లు పాల్గొనగా నూతన అధ్యక్షునిగా పోగుల నరసింహ, ప్రధాన కార్యదర్శిగా పొట్టబత్తుల కృష్ణమూర్తి, గౌరవ సలహాదారులుగా రిటైర్డ్ తహశీల్దార్ కొండూరు ఆంజనేయులు, రిటైర్డ్ టీచర్ ఎరుకలి సత్తయ్య, గాదగోని వెంకన్న, పొట్టబత్తుల సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్ట్ ఇల్లందుల గోపీనాథ్, ఉపాధ్యక్షులుగా కొల్లు వీరేశం, ఎరుకల శీను కుమార్, మండల వెంకన్న, సహాయ కార్యదర్శిగా మన్నెం ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులుగా ఆకుల సోమేశ్వర్, బొడ్డుపల్లి రమేష్, గుజ్జేటి రాజశేఖర్, గండమల్ల ఆంతయ్య, మాతంగి రవి, ఊట్కూరి రాజశేఖర్, బొడ్డుపల్లి సైదులు, పోలిశెట్టి సత్యనారాయణ, కొంపెల్లి నరసింహ, మేడి విజయ్, అలుగుబెల్లి వంశీరెడ్డి, రెడ్డిపల్లి వెంకటమ్మ, మద్దెల పద్మ, శ్రీరామ సంధ్య, పొడిచేటి నాగేశ్వరి తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సత్కరించారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి



కట్టంగూర్, మార్చి 19 (ప్రభాతవార్త)

తెలంగాణాలో జరుగుతున్న స్కాంలు, టీఎస్ పీఎస్సీలో పేపర్ లీకేజీ ఘటనలకు నిరసనగా టీపీసీసీ కమిటీ ఆదేశాలమేరకు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గ ఇన్ చార్జి కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ఆదివారం స్థానిక కాంగ్రెస్ నేతలు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మలను దహనంచేశారు. వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వమేనని, బీఆర్ఎస్ స్కాంల ప్రభుత్వాన్ని వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ముక్కామల శేఖర్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ చెవుగోని సాయిలుగౌడ్, మాజీ సర్పంచి గౌర నర్సింహ, కాంగ్రెస్‌పార్టీ నాయకులు మల్లెబోయిన యాదగిరి, గట్టిగొర్ల సత్తయ్య, బొడ్డుపల్లి సైదులు, ఏనుగు సైదులుమానస, కక్కిరేణి సైదులుగౌడ్, తాటిపాముల పాపయ్య, అనంతుల సురేష్, బొజ్జ శ్రీను, చెరుకు యాదగిరి, చింత గిరి, పులకరం శ్రీనివాస్, మేడి విజయ్‌కుమార్, గుండు నవీన్‌కుమార్, ఎర్రమాద లచ్చిరెడ్డి, చిలుముల సైదులు, తేలు నాగరాజు, దుప్పలపల్లి గణేష్, నర్సింగు సంతోష్, వెంకట్‌రెడ్డి, కారంపూడి సైదులు, ఎరుకల సత్తయ్య పాల్గొన్నారు.

## గ్రామ సమగ్రాభివృద్ధే లక్ష్యం



డిండి,మార్చి 19 ప్రభాతవార్త

గ్రామ సమగ్రాభివృద్ధే లక్ష్యమని మండలంలోని టి.గౌరారం సర్పంచి, బ్లాక్ కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు దొంతినేని నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం గ్రామంలో పార్లమెంట్ సభ్యులు నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిధులు రూ.20లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయనున్నట్లు వెల్లడించారు.

## సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం

హాలియా, ప్రభాతవార్త. మార్చి 19:



25 సంవత్సరాల తర్వాత అలనాటి స్నేహితులంతా ఒకే వేదికపై కలిసి ఆత్మీయ పలకరింపులతో చిన్ననాటి బాల్యాన్ని నెమరేసుకుంటూ.. చదువు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఇది హాలియాలోని అదర్శ ఉన్నత పాఠశాల 1997-98 బ్యాచ్ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం వివరాల్లోకి వెళ్తే పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు ఇబ్రాహీంపల్లి వద్ద గల వివేరా పంక్షన్ హాల్‌లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ 25 సంవత్సరాల తర్వాత కలిసిన తమ చిన్ననాటి స్నేహితుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివర్ల వెంకటయ్య, శివర్ల గాయత్రి, బాలయ్య, నాతి శ్రీనివాస్, మహ్మద్ షరీఫ్, చాపల శ్రీనివాస్, కోటయ్య, రావుల సైదులు, విద్యార్థులు వెంకన్న, సతీష్, కృష్ణన, రమేష్, పురుషోత్తం, కొండల్, చెరబండ రాజు, సుజాత, పుష్పాలత, జయసుధ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సభకు సీపీఎం నాయకులు

**అర్వపల్లి,బి** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, మాజీ శాసనసభ్యురాలు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సభకు ఆదివారం రామన్నగూడెం గ్రామం నుండి సీపీఎం నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వజ్జె

## కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ : ఎమ్మెల్యే



హాలియా, ప్రభాతవార్త. మార్చి 19:

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హాలియా మున్సిపాలిటీ 10వ వార్డుకు చెందిన షేక్ ముస్తాఫా రోడ్డు ప్రమాదంలో ప్రమాదశాత్తు మృతి చెందడం వల్ల పార్టీ సభ్యత్వం ఉండడంతో 2 లక్షల విలువల గల బీఆర్ఎస్ పార్టీ ఇన్స్‌రెన్సు చెక్కును బాధితుని భార్య షేక్ ఫాతిమాకు ఎమ్మెల్యే నోము భగత్ అందజేశారు. కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ గౌరవ లసహాదారులు వెంపటి శంకరయ్య, మండల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, చెరుపల్లి ముత్యాలు, సురభి రాంబాబు, బందిలి సైదులు, చాపల సైదులు, అన్వరుద్దీన్, ఉర్లగొండ వెంకటయ్య, సైదాచారి, పెద్దవూర మండల అధ్యక్షులు జటావత్ రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష పత్రాల లీకేజీపై సిట్టింగ్ జడ్జీతో న్యా విచారణ చేపట్టాలిః కాంగ్రెస్

హాలియా, ప్రభాతవార్త. మార్చి 19:

టీఎస్‌పీఎస్‌సీ పరీక్ష పత్రాల లీకేజీపై సిట్టింగ్ జడ్జీతో న్యాయ విచారణ చేపట్టాలని అనుముల మండల కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మండల అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో హాలియా ప్రధాన సెంటర్‌లో నిరసన, రాస్తారోకో నిర్వహించి కేఈఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 30 లక్షల మంది విద్యావంతులైన, నిరుద్యోగ యువతకు జీవితాలకు సంబంధించిన టీఎస్‌పీఎస్‌సీ పరీక్షల ప్రశ్నా పత్రాల లీకేజీ వ్యవహారంపై రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని, ఈవ్యవహారంలో చైర్మన్‌తో పాటు సభ్యులను వెంటనే తొలగించాలన్నారు. తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ కాకునూరి నారాయణగౌడ్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, వెంపటి శ్రీనివాస్, మలిగిరెడ్డి భానుచందర్‌రెడ్డి, జూపల్లి శ్రీనివాస్, పొంపాటి శ్రీనివాస్, పిల్లి అంజనేయులు, తక్కెళ్లపల్లి సైదులు, కుక్కడాల అంజనేయులు, నామని సుధాకర్, వర్కాల శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం రమణయ్య, నకిరేకంటి సైదులు, గోపిశెట్టి వెంకన్న, సత్యనారాయణరెడ్డి, ఎడ్ల సోమయ్య, మల్లిఖార్జున్‌రెడ్డి, అబ్బాస్, హనుమంతరావు, రామలింగయ్య, నరేస్, మదర్, విజయ్, మురళి, సింగారపు నరేష్, రంజిత్, సాజిద్, సాతిన్, వసంతకుమార్, యడవల్లి సంతోష్, సోహెల్, శ్రీకాంత్, చందు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిరుమర్తికి కోలాట బృందం కృతజ్ఞతలు



కట్టంగూర్, మార్చి 19 (ప్రభాతవార్త)

మండలంలోని రామచంద్రాపురంనకు చెందిన మహిళా కోలాట బృందం సభ్యులు ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను కలిశారు. ఈసందర్భంగా పలువురు కోలాట సభ్యులు మాట్లాడుతూ తాము గ్రామంలో కోలాట సామగ్రి కోసం ఎమ్మెల్యే చిరుమర్తిని అడగగానే రూ.20వేలను వెచ్చించి కోలాట సామగ్రిని అందజేశారని గుర్తు చేశారు. ఈసందర్భంగా కోలాటబృందం సభ్యులు ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## బిఆర్ఎస్ కార్యకర్తకు చిరుమర్తి ఆర్థిక సహాయం



కట్టంగూర్, మార్చి 19 (ప్రభాతవార్త)

ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న బిఆర్ఎస్ యువజన కార్యకర్త పన్నాల పరమేష్ కుటుంబాన్ని ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరామర్శించారు. పరమేష్ ఆరోగ్య పరిస్థితిని కనుకొని విశ్రాంతి తీసుకోవాలని, వైద్యుల సలహాలు పాటించాలని సూచిస్తూ రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఎమ్మెల్యే వెంట జడ్పీటిసి తరాల బలరామ్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పోగుల నర్సింహ, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు వల్లపు రమేష్, అంతటి నగేష్ ఉన్నారు.



# ఏకరూప దుస్తుల్లో ఇక "న్యూలుక్"




## మండల కేంద్రాలకు చేరిన యూనిఫామ్ క్లాత్

అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:
ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించే కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు అందించనున్న ఏకరూప దుస్తులు రానున్న విద్యా సంవత్సరం నుండి కొత్త తరహాలో దర్శనమివ్వనున్నాయి. ఇందుకు సంబంధించిన విధి విధానాలు, తరగతుల వారీగా విద్యార్థిని, విద్యార్థులకు ఉండాల్సిన యూనిఫామ్‌ల రకాలను ఇప్పటికే అన్ని మండల కేంద్రాలకు చేరవేశారు. వీటితో పాటు ఒక్కో విద్యార్థికి రెండు జతల చొప్పున అందించాల్సిన యూనిఫామ్‌ల క్లాత్‌లు అన్ని మండల కేంద్రాలకు చేరాయి. వీటితో పాటు ఆయా పాఠశాలలకు కూడా మండల విద్య వనరుల కేంద్రాల నుండి చేరవేయడం ప్రారంభమైంది. జిల్లా వ్యాప్తంగా 1316 పాఠశాలలకు గాను 72వేల మంది విద్యార్థులకు ఈ యూనిఫామ్‌లను అందజేస్తున్నట్లు కమ్యునిటి మొబలైజేషన్ అధికారి ఎస్‌కె సైదులు పేర్కొన్నారు. గత ఏడాది





విద్యార్థులకు యూనిఫామ్‌లు అందించడంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నామని ఈ ఏడాది పాఠశాలలు పునఃప్రారంభమయ్యేనాటికి విద్యార్థులందరికి యూనిఫామ్‌లు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకొని ఈ యూనిఫామ్‌లను నూతన పద్ధతుల ద్వారా కుట్టించి విద్యార్థులకు అందజేయాలని అన్నారు. ఈ న్యూలుక్ ద్వారా వచ్చే యూనిఫామ్‌లు 1 నుండి 3వ తరగతి వరకు బాలికలకు గౌను తరహాలోను, 4,5 తరగతులకు షర్టింగ్ షూటింగ్, 6 నుండి 12వ తరగతి వరకూ పంజాబీ డ్రస్‌లో ఉన్నాయి. అదే విధంగా బాలురలో 1 నుండి 7వ తరగతి వరకూ షర్టు, నిక్కరు తరహాలోను, 8 నుండి 12వ తరగతి వరకూ ఫ్యాట్ షర్ట్ తరహాలోను ఉండనున్నాయి.

**అన్ని మండల కేంద్రాలకు తరలింపు:**
2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఏకరూప దుస్తులను పాఠశాలల పునఃప్రారంభం రోజే అందించే విధంగా చర్యలు తసుకుంటున్నట్లు జిల్లా కమ్యునిటి మొబలైజేషన్ అధికారి ఎస్‌కె సైదులు పేర్కొన్నారు. ఇప్పటికే అన్ని మండలాలకు యూనిఫామ్ క్లాత్‌లను తరలించడం జరిగిందని మండలాల వారీగా పంపిణీ కూడా ప్రారంభమైందని ఆయన అన్నారు.



## పది పరీక్షలకు సన్నాహాలు షురూ.!



అశ్వారావుపేట టౌన్, మార్చి 19 ప్రభాతవార్త:
ఏప్రిల్ 3వ తేదీ నుండి జరగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు సన్నాహాలు మొదలయ్యాయి. అశ్వారావుపేట మండలంలో మూడు కేంద్రాల ద్వారా 548 మంది విద్యార్థిని, విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా నుండి వచ్చిన మొదటిసెట్‌ను ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో భద్రపరిచారు. రూట్ ఆఫీసర్ పి కృష్ణయ్య, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ మరియు డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌లు హరిబాబు, ఫణి కుమార్‌రెడ్డి, నర్సింహారావు, రాంబాబు, పుల్లయ్య, గణేష్, మధులు పాల్గొన్నారు.

# సెర్ప్ కుటుంబాల్లో సంబురాలు

## ఇరవై ఏళ్ల నిరీక్షణకు తెర.!

అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:
ప్రభుత్వ ఉద్యోగులతో సమాన వేతనాలు అందించాలని తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని 20 ఏళ్ళుగా సెర్ప్ ఉద్యోగులు చేస్తున్న కృషికి ఎట్టకేలకు ఫలితం లభించింది. రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేస్తూ జీవో నెంబర్ 11ను ప్రభుత్వం శనివారం విడుదల చేసింది. దీంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న సెర్ప్ కుటుంబాల్లో సంతోషాలు వెల్లివిరిసాయి. ఎల్ 1 స్థాయి నుండి ఎల్ 5 స్థాయి వరకూ జిల్లా వ్యాప్తంగా 145 మంది ఉద్యోగులకు ఈజీవో ద్వారా లబ్దికలగనుంది. మండల సమాఖ్య కమిటీ కోఆర్డినేటర్స్‌ను, అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్, మండల డిజిటల్ రిప్రంజెటివ్‌లను ఆఫీస్ సబార్డినెంట్ కేటగిరిగా మండల బుక్కీపర్స్‌న్ రికార్డు అసిస్టెంట్ స్థాయిగా కమ్యునిటి కోఆర్డినేటర్స్‌ను జూనియర్ అసిస్టెంట్ కేటగిరిగా, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్‌లను సీనియర్ అసిస్టెంట్‌లుగా ,నిర్ధారించి ఆయా స్థాయిలకు పేస్కేల్ అమలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

ప్రభుత్వానికి కృతజ్ఞతలు:
తమ సమస్యల సాధనకు ఇకనైనా ప్రభుత్వం స్పందించినందుకు తాము కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలగాణ గ్రామీణాభివృద్ధి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బి ప్రసాద్



పేర్కొన్నారు. పే స్కేల్ అమలు కోసం 20 ఏళ్ళుగా కృషిచేస్తున్నామని తెలిపారు. వీటితో పాటు కెరీర్ ఇంక్రిమెంట్‌లు, సర్వీస్ సంబధిత సమస్యలు, ప్రమోషన్‌లు అంశాలపై ప్రభుత్వం నుండి ఇంకాస్పష్టత రావాల్సి ఉందన్నారు.

## అశ్వారావుపేటలో భారీ వర్షం


### 90.4మి.మీల వర్షపాతం నమోదు

### అకాల వర్షాలకు రైతన్న బంబేలు



అశ్వారావుపేట రూరల్, మార్చి 19 ప్రభాతవార్త:
బంగాళఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనంతో అశ్వారావుపేట మండల వ్యాప్తంగా శనివారం రాత్రి భారీ వర్షం పడింది. మూడు రోజులుగా ఓ మోస్తరు వర్షాలు కురుస్తుండగా శనివారం రాత్రి, ఆదివారం తెల్లవారు జామున మాత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం పడటంతో పలువురు రైతులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. ఇదిలా ఉండగా మండలంలో కురిసిన వర్షం 90.4మి.మీల వర్షపాతం నమోదయినట్లు అధికారులు తెలిపారు. ఈదురు గాలులతో వర్షం పడటంతో మొక్కజొన్న, పొగాకు, యాసంగి వరి, మిరప, అరటి, కాకర, మామిడి రైతులు బంబేలెత్తిపోయారు. మండలంలో కొన్నిచోట్ల పొగాకు పందిళ్ళు, కాకర పందిళ్ళు నేలమట్టం అయ్యాయి. మొక్కజొన్న, అరటి పంటలు నేలమట్టమయ్యాయి. ఇక మామిడి రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. ఇప్పటికే మామిడి తోటలకు పూత, కాత ఉండే విధంగా రకరకాల మందులు పిచికారీ చేసి కంటికిరెప్పలా కాపాడుకుంటూ వస్తుండగా అకాల గాలిదుమారంతో కూడిన వర్షాలతో కొన్నిచోట్ల పిందెలు రాలిపడ్డాయి. వడగండ్ల వాన ప్రభావం లేనప్పటికి గాలివానతో మామిడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## గులాబ్ తుఫానుతో పంట నష్టం



అన్నపురెడ్డిపల్లి, మార్చి 19, ప్రభాతవార్త
గులాబ్ తుఫాను కారణంగా గత రెండు రోజులుగా మండలంలో కురుస్తున్న వర్షాలకు చేతికి వచ్చిన పంట నేలమట్టమయింది. ఆదివారం తెల్లవారు జామున వివరీతమైన గాలితో వర్షం పడటంతో మండలంలోనివలు ప్రాంతాలలో పంట నష్టం ఏర్పడింది. మందస్తుగా వరి నాట్లు వేయట ంతో మరో వారం పది రోజులలో పంట చేతికి వస్తుందని ఎదురు చూస్తున్న రైతులకు తుఫాను కారణంగావచ్చిన గాలి వానకు సగానికి పైగా పంట రాలి నేలపాలైందని ఆవేదన చెందుతున్నారు. పెట్టుబడులు పెట్టిపంట చేతికి వచ్చే సమయానికి ఇలా ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు నష్టపోవలసి వస్తుందని, వ్యవసాయాధికారులు పంట నష్టాలను అంచనా వేసి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతున్నారు.

## మండలానికి చేరిన పది ప్రశ్నా పత్రాలు

అన్నపురెడ్డిపల్లి, మార్చి 19, ప్రభాతవార్త
ఏప్రిల్ 03 వ తేదీ నుండి 11 వ తేదీ వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షల సెట్ 1 ప్రశ్నా పత్రాలు పోలీస్ స్టేషన్‌కు చేరాయి. మండల విద్యాశాఖాధికారి సత్తెనపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 282 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని,మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు, సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదిపరీక్షలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి



అన్నపురెడ్డిపల్లి, మార్చి 19, ప్రభాతవార్త
తెలంగాణా ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చి ప్రశ్నాపత్రాలు లీకు చేసి నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటుందని టి.పి.సి.సి మెంబర్ సున్నం నాగమణి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోఅధ్యక్షుడు వనమా గాంధీ సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కే.సి.ఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధించుకున్న తెలంగాణాలో నియామకాలు వస్తాయని ఆశపడినయువతకు టియస్‌పియస్సీ లాంటి పేపర్లను కొంత మందికి అమ్ముకుని కష్టపడి చదివే విద్యార్థుల జీవితాలనునాశనం చేస్తున్నారని, నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకునే బిఆర్‌యస్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలనిరాష్ట్ర గవర్నర్‌ను కోరారు. లీకులకు బాధ్యతగా ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు చల్లా పుల్లయ్య, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిచీకటి శ్రీనివాసరావు, నాయకులు గోళ్ళ ముత్తయ్య, ఇనగంటి ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు,నర్సింహారావు, చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటకు చేరిన 10 ప్రశ్నాపత్రాలు



దమ్మపేట, మార్చి 19 ప్రభాతవార్త:
త్వరలో ప్రారంభం కానున్న 10వ తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు ఆదివారం దమ్మపేట చేరాయి. దమ్మపేటకు చేరుకున్న ప్రశ్నాపత్రాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో మండల విద్యాశాఖ అధికారిణి కేసరి లక్ష్మి, ఎస్ఐ శ్రావణ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో మండలంలోని చీఫ్‌సూపరింటెండెంట్‌లు, డిపార్టమెంటల్ ఆఫీసర్‌లు ప్రశ్నాపత్రాలను రిసీవ్ చేసుకొని పరిశీలించి పోలీస్ స్టేషన్‌లోని స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరిచారు. ఏప్రిల్ 3వ తేదీ నుండి టెన్త్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి.

## 40 ఎకరాలలో దెబ్బతిన్న పంట

*సత్తుపల్లి,మార్చి 18, ప్రభాతవార్త:*

ఆరుగాలం కష్టపడి వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంట చేతికివచ్చే దశలో ప్రకృతి వర్షం, ఈదురుగాలులతో కన్నెర్ర చేయడంతో మొక్కజొన్న పంట రైతుకు తీవ్రనష్టం వాటిల్లింది ఎకరానికి రూ. 30 వేలు చొప్పున పెట్టుబడి పెట్టి పండిస్తున్న రైతుకు మరి కొద్ది రోజులలో పంట చేసికి వస్తుందన్న క్రమంలో శనివారం సాయంత్రం వీచిన ఈదురుగాలులు, వర్షం ప్రభావంగా నియోజకవర్గ పరిధిలోని వేం సూరు మండలం, కల్లూరు గూడెం గ్రామంలోని ఏడుగురు రైతులకు చెందిన దాదాపు 40 ఎకరాలు మొక్కజొన్న పంట దెబ్బతిందని సంబంధిత రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బండి శ్రీనివాసరెడ్డి 6 ఎకరాలు, కోల వెంకటేశ్వరరావు 7, ఆముదాల మధు 4, తన్నీరు ప్రవీణ్ 2, నేలపాలు రామకృష్ణ 3, బొమ్మనబోయిన రంగారావు 3, కొండపల్లి కృష్ణారెడ్డి 7 ఎకరాలలో పైన తెలిపిన రైతులకు చెం దిన మొక్క జొన్న మొత్తం 40 ఎకరాలు అకాల వర్షం, గాలి దుమ్ము ప్రభావంతో నేలకొరిగి దెబ్బ తిందని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. వేలాదిరూపాయలు పెట్టుబడులు పెట్టినటువంటి పంట చేతికి వచ్చే సమయంలో ఈ నష్టంవాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

# అకాల వర్షంతో రైతుల కడగండ్లు



**కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 19**

సింగరేణి మండలంలో ఆదివారం తెల్లవారుఝామున కురిసిన బారీ వర్షంతో రైతులకు భారీ నష్టం వాటిల్లింది. అర్ధరాత్రి సమయం నుండి తెల్లవారు వరకు వర్షం కురవటంతో మొక్కజొన్న, జొన్న చేలు పడిపోగా కూరగాయలతోటల్లోకి బారీగా వరదనీరు చేరుకుంది. పలు ప్రాంతాలలో ఆరబెట్టిన మొక్కజొన్నలు, మిర్చి తడిసి ముద్దయ్యాయి రైతులు ఆరుగాలం పండించి పంట తీరా చేతికి వచ్చే సమయానికి తడిసి పోవడంతో పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. మాదారం,కారేపల్లి రహదారి మార్గంలో పేరుపల్లి సమీపంలోని మల్లన్నగూడెం వద్ద రహదారికి అడ్డంగా చెట్టు పడిపోవడంతో వాహనాల రాకపోకలకు విఘాతం ఏర్పడింది. గ్రామస్తులు చెట్టును తొలగించి రాకపోకలు పునరుద్దరించారు.



అదేవిధంగా రాత్రి సమయాల్లో బారీగా పిడుగులు పడటంతో పేరుపలి ్ల వద్ద వరిపొలాల్లో విద్యుత్‌లైన్‌పై పిడుగు పడటంతో మెయిన్ లైన్ తెగిపోయింది. దీంతో అప్రమత్తమైన విద్యుత్



శాఖ సిబ్బంది అత్యవసరంగా విద్యుత్ లైన్‌ను పునరుద్ధరించారు. మండలంలోని అనేక ప్రాంతాలలో రైతులకు జరిగిన పంట నష్టం విషయంలో అధికారులు బాదిత రైతుల జాబితాను గుర్తించి ఎకరానికి రూ. 50వేల నష్టపరిహారం చెల్లించాలని టిపిసిసి సభ్యులు దరావత్ రామ్మూర్తి నాయక్ డిమాండ్‌చేసారు అకాల వర్షం కారణంగా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని అధికారులు తక్షణమే స్పందించి నష్టపరిహారం అందించాలని కోరారు.

# బాధ్యులను కఠినంగా శిక్షించాలి

**కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 19**

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ముఖ్యమంత్రి కెసిఆర్ అసమర్ధ పాలనలో ఎవరూ బాగుపడలేదని, టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజికి బాద్యులైన కఠినంగా శిక్షించాలని, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ అన్నారు కారేపల్లి బస్టాండ్ సెంటర వద్ద ఆదివారం నిరసన తెలుపుతూ ఇటీవల జరిగిన గ్రూప్-1తోపాటు మరికొన్ని పరీక్షలకు సంబందించి పేపర్ లీకేజిలకు రాష్ట్ర ప్రభుత్వమే నైతిక బాద్యత వహిస్తూ రాజీనామా చేయాలని కాంగ్రెస్‌నేతలు తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ గత 8 సంవత్సరాల నుండి ఏ ఒక్క ఉద్యోగ ప్రకటన ఇవ్వకపోగా ఎట్టకేలకు ఇచ్చినట్లే ఇచ్చి ఇలా విద్యార్ధుల జీవితాలతో ఆడుకోవడం సరైంది కాదన్నారు. కేవలం రూ. 200 అప్లికేషన్ ఫీజు లేదని ప్రకటించిన కెటిఆర ఎన్నో సంవత్సరాలుగా కోచింగ్ సెంటర్లలో లక్షల రూపాయల పీజులు కడుతూ చదువుకున్న విద్యార్ధుల భవిష్యత్ నేడు అంధకారంగా మారిందన్నారు ప్రజలు రైతులు, విద్యార్ధుల మీద



గౌరవం లేని ప్రభుత్వం తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఎస్‌టి సెల్ అధ్యక్షులు వాంకుడోతు గోపాల్, కారేపల్లి టౌన్ అధ్యక్షులు పోలగాని శ్రీనివాసరావు, నాయకులు చట్టు వీరభద్రం, చాంద్‌పాషా, సముద్రాల వీరన్న, ఓం ప్రకాష్ బూబు, సంగు నాగయ్య, తాడ్వాయి రాములు, హంకీ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను దోచుకుంటున్న కెసిఆర్ కుటుంబం

## ధరావత్ రామ్మూర్తి నాయక్, కట్ల రంగారావు

**వైరా, మార్చి19,ప్రభాతవార్త:**

వైరా మండలం పాలడుగు నరగామంలో శనివారం సాయంత్రం పాలడుగు గ్రామంలో కాంగ్రేస్ నాయకులు కట్ల సాయికిరణ్ అధ్యక్షతన నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టిపిసిసి సభ్యులు వైరా నియోజకవర్గ కాంగ్రేస్ నాయకులు ధరావత్ రామ్మూర్తినాయక్, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు హాజరై జెండా దిమ్మె ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సభలో వీరిరువురు ప్రసంగిస్తూ బంగారు తెలంగాణను సాధిస్తున్న కెసిఆర్ స్కామ్‌లు తెలంగాణ లీకుల తెలంగాణ లీకుల తెలంగాణను సృష్టించి తెలంగాణ సంపదను దోచుకొని వారి కుటుంబ సభ్యులకే మొత్తం అధికారాన్ని కట్టబెట్టి తెలంగాణ రాష్ట్ర ప్రజల సందపను దోచుకొని లక్షల కోట్లకు పరిగెత్తారని వారు పేర్కొన్నారు. ఎన్నో కష్టాలు పడి నిరుద్యోగులు గ్రూప్ వన్ లీకులు చేయించి కొన్ని లక్షల రూపాయలు కెసిఆర్ కుటుంబం అక్రమంగా డబ్బులు సంపాదించి టిఎస్‌పిఎస్‌సి బోర్డు ప్రతిష్టను దెబ్బతిసిందని, దీనివలన తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పవర్ లీకేజీ



వ్యవహారాన్ని సిబిఐకి అప్పగించాలని, దీనివెనుక ఉన్న టిఆర్ఎస్ ప్రముఖులను వెంటనే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ముందుగా గ్రామంలోని మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి, రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బిఆరర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదలకు ఇళ్ళు కట్టుకోవడానికి రూ.5లక్షలు, రైతులకు రూ.2లక్షల రుణమాఫి, మహిళలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్‌ను అందిస్తామని, రానున్న ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేసి వైరా నియోజకవర్గంలో కాంగ్రేస్ జెండాను ఎగరవేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యనరకమంలో మత్స్యశాఖ డైరెక్టర్ గుడిమల్ల రత్తయ్య, వెంపటి రంగారావు, కాంగ్రేస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, షేక్ రఫి, పుట్టా రామారావు, బలుగూరు సైదుబాబు, మోదుగు తిరుపతిరావు, షేక్ మహ్మద్‌అలి, గణపారపు కృష్ణయ్య, మోదుగు రాజు, గంజిపోయిన శ్రీను, పుట్టా మస్తాన్, బడుగురు శాంతయ్య, మణిగ రామకృష్ణ, బొట్టు రంగా, నామాల లక్ష్మణరావు, బోయిన రాంబాబు, కాంతారావు, కృష్ణ, గురుస్వామి, రేచర్ల రాముడు, పాణ్యం భాస్కర్, గుత్తికొండ వీరబాబు, యామాల భాస్కర్, కంభంపాటి సత్యనారాయణ, బండ్ల కృష్ణ, రాజేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### హరిశరణ్, జాహ్నవిలను ఆశీర్వదించిన మదన్‌లాల్

**వైరా, :** 9వ వార్డులో పసుపులేటి సురేష్, దుర్గా దంపతుల కుమారుడు హరిశరణ్, కూతురు జాహ్నవిల పంచకట్టు ఓణీల వేడుక లో మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ చిన్నారులను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో దండ్యాల వెంకటనర్సయ్య, విలాసాగరం వెంకటేశ్వరరావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, కొత్తా వెంకటేశ్వరరావు, హనుమకొండ రమేష్, కిలారి కిరణ్‌కుమార్, విలాసాగరం నరేష్, యంగ్రాతి గోపాలరావు, మూల దుర్గాప్రసాద్, కారుకొండ బోస్, ఏలూరు నర్సింహారావు, ముదిగొండ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.






### బాదిత కుటుంబానికి బియ్యం వితరణ



**కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 19**

కారేపల్లిలో గల భరత్‌నగర్ కాలనీకి చెందిన కందకూరి గురవప్ప ఇటీవల మృతి చెందటంతో బాధిత కుటుంబానికి మండల బిఆర్ఎస్ నేతలు బియ్యం వితరణగా అందజేసారు ఆదివారం గురవప్ప కుటుంబసభ్యులు శాంతి, వరప్రసాద్, నరేష్, రమేష్‌లను కలసి భరోసా కల్పిస్తూ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు ఈ కార ్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సర్పంచ్ బానోతు కుమార్, మర్సకట్ల రోశయ్య, షేక్ షఫీ, చెవుల చందు, ఆదెర్ల రామారావు, భూక్యా రాంకిషోర్, బానోతు వీరన్న (చక్రం), కార్యాలయ ఇంచార్జి తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### బాదిత కుటుంబానికి నగదు వితరణ



**కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 19**

సిం‌రేణి పంచాయతీ భరత్ నగర్ కాలనికి చెందిన కందుకూరి గురప్ప కుటుంబసబ్యులను ఆదివారం మండల కాంగ్రెస్‌నేతలు పరామర్శించి ఆర్ధిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల పార్టీ అద్యక్షులు తలారి చంద్రప్రకాష్, కారేపల్లి టౌన్ అధ్యక్షులు పోలగాని శ్రీనివాసరావు, తాడ్వాయి రాములు, మండల ఎస్టీ సెల అధ్యక్షులు వాంకుడోతు గోపాల్‌నాయక్, సంగు నాగయ్య, ఓం ప్రకాష్ బూబ పాల్గొన్నారు.

### నూతన వదూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నేతలు



**కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 19**

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లికి చెందిన జిఆర్ ప్లెక్సీ ప్రొప్రయిటర్ లాకావత్ గణేష్-నీహారికల వివాహానికి హాజరై ఆదివారం మండల బిఆర్ఎస్ నేతలు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, జిల్లా దిశ కమిటి సభ్యులు, సర్పంచ్‌బానోతు కుమార్, మర్సకట్ల రోశయ్య, భూకా ్య రాంకిషోర్‌నాయక్, ఆదెర్ల రామారావు, బూక్యా సాగర్, కార్యాలయ ఇంచార్జి తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనాలకు 'బీఆర్ఎస్' నేతలు సన్నద్ధం

## గ్రామ స్థాయిలో సమీక్షా సమావేశాలు ప్రారంభం

సత్తుపల్లి,మార్చి 19,(ప్రభాతవార్త):

అసెంబ్లీ ఎన్నికల సమయం ఆరు నెలల వ్యవధి ఉండటంతో బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఇప్పటి నుంచే గ్రామస్థాయి నుంచి పార్టీ కేడర్‌ను అప్రమత్తం చేయడానికి ప్రయత్నాలు ప్రారంభించింది. దీనిలో భాగంగా టీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్‌ప్రెసిడెంట్,పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్ పిలుపు మేరకు మరియు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సూచనలతో సత్తుపల్లి నియోజకవర్గవ్యాప్తంగా మండల కేంద్రాలతో పాటు గ్రామాలలో ఆ పార్టీ నేతలు ఆదివారం నుంచి సమీక్షా సమావేశాలు ప్రారంభించారు.రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించి మూడవ సారి కేసీఆర్‌ని ముఖ్యమంత్రిని చేసి దేశంలో ఏ రాష్ట్రంలో అమలుకానటువంటి సంక్షేమ పథకాలను కొనసాగించుకుందామని మండలాల నాయకత్వం గ్రామ స్థాయి నాయకులను,కార్యకర్తలను అప్రమత్తం చేసే పనిలో నిమగ్నమయ్యారు. నియోజకవర్గంలో త్వరలో మండలాల స్థాయిలో జరిగే బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలకు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున హాజరై ఈ సమ్మేళనాలను



జయప్రదం చేయాలని కార్యకర్తలను, నాయకులను చైతన్యవంతుల్ని చేసే పనిలో మండల కేడర్ అప్రమత్తమైంది. సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాల్లోని గ్రామాలలో ఆదివారం సమీక్షా సమావేశాలు ప్రారంభించారు. సత్తుపల్లి మండలంలో రామానగరం, గంగారం, నారాయణపురం, బేతుపల్లి, సధాశివునిపాలెం తదితర గ్రామాలతో పాటు సత్తుపల్లి మున్సిపాలిటీలో 1, 3,16,17 తదితర వార్డులలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ చైర్మన్ వనమా వాసు, ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, మండల పార్టీ ప్రెసిడెంట్ వై. శ్రీనివాసరావు, బీఆర్ఎస్‌నాయకులు ఎస్. హరికృష్ణారెడ్డి, వైస్ సర్పంచ్ కాలినేని వెంకటేశ్వరరావు, మండలయూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు,ఆయా గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బంధు, రైతు భీమా, కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ తదితర సంక్షేమ పథకాలు వివరిస్తూ ఇంకా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. వేంసూరు మండలంలో రామన్నపాలెం, అడసర్లపాడు, కుంచపర్తి, కేజె మల్లేల తదితర గ్రామాలల పార్టీ అధ్యక్షులు పాల వెంకటరెడ్డి, ఎంపిపి పగుట్ల వెంకటేశ్వరరావు, జెడ్పిటీసి ఎం. సుమలత, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు తదితరులు సమావేశాలలో పాల్గొన్నారు. కల్లూరు మండలంలో చిన్నకోరుకొండ, మర్లపాడు, తెలగారం తదితర గ్రామాలలో ఎంపిపి బి. రఘు, జెడ్పిటీసీ కట్టా అజయ్ కుమార్, పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు తదితరులు పాల్గొంటుండగా, పెనుబల్లి, తల్లాడ మండలాల్లో ఆయా పార్టీల మండల అధ్యక్షులు, ఎంపిటీసీలు, జెడ్పిటీసీల ఆధ్వర్యంలో గ్రామాలలోని గ్రామ శాఖల ఆధ్వర్యంలో పార్టీ సమీక్షా సమావేశాలు నిర్వహించారు. త్వరలో మండల కేంద్రాలలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించ తలపెట్టిన ఆత్మీయ సమ్మేళ న కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యేందుకు మండల స్థాయి నాయకత్వం నడుం బిగించింది.




## లిటిల్ ఫ్లవర్ చర్చిలో జోజప్ప పండుగ



కల్లూరు, మార్చి 19, (ప్రభాతవార్త)

పునీత జోజప్ప పండుగ ఆదివారం లిటిల్ ఫ్లవర్ చర్చిలో ఘనంగా జరిపారు. కల్లూరు విచారణ పరిధిలో గల 10 గ్రామాల నుంచి సుమారు 200 మంది అత్యధిక భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. రెవరెండ్ ఫాదర్ విన్సెంట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భార్యాభర్తల ధాన్య వడకం భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు విచారణ సహాయ గురువులు రెవరెండ్ ఫాదర్ దేవదాసం, లిటిల్ ఫ్లవర్ స్కూల్ మేనేజర్ రెవ. ఫాదర్ లూర్దు, కొత్తగూడెం విచారణ గురువులు రెవ. ఫాదర్ ఆనంద్, లిటిల్ ఫ్లవర్ చర్చి కన్యస్త్రీలు, చర్చి పారిస్ కమిటి ప్రెసిడెంట్ కార్యదర్శి కిరణ్‌కుమార్, ప్యారిస్ కమిటీ సభ్యులు, కల్లూరు విచారణ మరియదళం సభ్యులు, కల్లూరు విచారణ పరిధిలోని 10 గ్రామాల ప్రజలు, దీక్ష సోదరీ సోదరులు, దైవ భక్తులు, సంఘ పెద్దలు, పంతులు తదితరులు పాల్గొన్నారు.

## ఓసీలలో 40 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం

సత్తుపల్లి,మార్చి 19,(ప్రభాతవార్త):

గత రెండు రోజుల నుంచి తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాల మూలంగా సత్తుపల్లిలోని జేవీఆర్, కిష్టారం ఓపెన్ కాస్టులలో నీరు చేరడంతో బొగ్గు ఉత్పత్తి, ఓబీల పనులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ వర్షం ప్రభావంవల్ల సత్తుపల్లి జేవీఆర్ ఓపెన్ కాస్టులో 35 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి తీవ్ర ఆటంకం కలగగా, ఓబి 3 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికి తీయడానికి తీవ్ర ఆటంకం ఏర్పడింది. అదే విధంగా కిష్టారం ఓపెన్ కాస్టులో రోజుకు 30 వేల ఓబి క్యూబిక్ మీటర్ల చొప్పున రెండు రోజులలో 60 వేల క్యూబిక్ మీటర్ల మట్టిని వెలికి తీయడానికి అంతరాయం ఏర్పడింది. ఈ ఓసీలో 4 వేలు టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. రెండు రోజుల పాటు కురిసిన వర్షాల ప్రభావం మూలంగా జేవీఆర్ ఓసీ, కిష్టారం ఓసీలలో 3.60 లక్షల ఓబి క్యూబిక్ మీటర్ల మట్టి



వెలికి తీతకు అంతరాయం కలగడంతో పై రెండు ఓసీలలో 40 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగిందని కిష్టారం ప్రాజెక్టు అధికారి, జేవీఆర్ ఓసీ ఇంచార్జి పీవో ఎం.వి. నర్సింహారావు తెలిపారు.

## కొత్త రేషన్ దుకాణాలకు దరఖాస్తుల ఆహ్వానం

### రెవిన్యూ డివిజన్ అధికారి సూర్యనారాయణ వెల్లడి

కల్లూరు, మార్చి 19, (ప్రభాతవార్త)



డివిజన్ పరిధిలో 19 కొత్త రేషన్ దుకాణాలకు దరఖాస్తులకు చేసుకోవచ్చని డివిజనల్ అధికారి సూర్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రేపటి నుంచి ఈ 19 రేషన్ దుకాణాలకు దరఖాస్తులు చేసుకోవచ్చని, ఆఖరు తేది ఏప్రిల్ మూడవ తేదీ వరకు ఉంటుందని, వీటికి పరీక్షలు నిర్వహిస్తామని, ఈ పరీక్షలు ఏప్రిల్ 16న నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు డివిజనల్ అధికారి కార్యాలయంలో సంప్రదించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు సింగిశాల ప్రసాద్, మండల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో కుదేళ్లయిన అన్నదాత

### 180 ఎకరాలలో మొక్కజొన్నకు అపార నష్టం ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చిన ఏవో

సత్తుపల్లి,మార్చి 19,(ప్రభాతవార్త):

తుఫాన్ ప్రభావం మూలంగా శనివారం రైతు మొక్క నాటిన దగ్గర నుంచి పంట చేతికి వచ్చే సమయం వరకు ఆరుకాలం కష్టపడి పండించినటువంటి పంటకు ఓ వైపు గిట్టుబాటు ధరలు లేక ,మరో వైపు చీడ పీడలను తట్టుకొని ఇవరికి పంట చేతికి వచ్చే దశలో అకాల వర్షం రూపేన శనివారం గాలి, వర్షం మూలంగా మొక్కజొన్నకు అపార నష్టం ఏర్పడటంతో రైతు మొక్కజొన్నపై పెట్టుకున్న ఆశలు అడిఆశలైయ్యాయి. వేంసూరు మండలంలో కల్లూరుగూడెం గ్రామంలో 40 ఎకరాలు, రాయుడుపాలెంలో 50 ఎకరాలు, మర్లపాడులో 7 ఎకరాలు, లింగపాలెంలో 3 ఎకరాలు, దూళ్ళ కొత్తూరులో 2 ఎకరాల చొప్పున మొత్తం 180



ఎకరాలలో మొక్కజొన్నకు అపార నష్టం వాటిల్లిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎకరానికి ఈ పంటకు రూ. 30 వేల నుంచి రూ. 50 వేల వరకు పెట్టుబడి పెట్టి సాగు చేస్తున్నామని ఇంకా కొన్ని రోజులలో పంట చేతికి వచ్చే దశలో ఉందని, ఈ అకాల వర్షం కారణంగా పై గ్రామాలకు చెందిన 70 మంది రైతులు సాగు చేసిన పంట నేలకొరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పుట్టినదగ్గరల్లా అప్పులు తెచ్చి సాగు చేసిన పంట మాకు చేతికి వస్తుందని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నామని, గాలి, వర్షం కారణంగా మా ఆశలు ఆడిఆశలైయ్యాయని రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. రైతులకు జరిగిన నష్టాన్ని వేంసూరు వ్యవసాయ అధికారి రామ్మోహన్‌రావు పై గ్రామాలలో దెబ్బతిన్న మొక్కజొన్న చేలను ఆదివారం పరిశీలించి దాదాపు 180 ఎకరాలలో మొక్కజొన్న దెబ్బతిందని ఈ వివరాలను ఉన్నతాధికారులకు నివేధిక ఇవ్వనున్నట్లు ప్రభాతవార్తకు తెలిపారు. తీవ్రంగా నష్ట పోయిన తమను ఆదుకోవాలని బాధిత రైతులు బండి శ్రీనివాసరెడ్డి, కోలా వెంకటేశ్వరరావు,ఆముదాల మధు, తన్నీరు ప్రవీణ్, నేలపాల రామకృష్ణ, వంగనబోయిన రంగారావు, కొండపల్లి కృష్ణ తదితరులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### టిడిపి మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు

తల్లాడ, మార్చి 19, (ప్రభాతవార్త)



అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని టిడిపి తల్లాడ మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మండలంలో అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షానికి మొక్కజొన్న, మిరప, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షానికి నేల పాలైందన్నారు. రైతులు లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి నష్టపోయారన్నారు. తక్షణమే అధికారులు రైతుల పంట పొలాలను పరిశీలించి వారికి ప్రభుత్వం నుండి సహాయం అందేలా చూడాలని కోరారు. లేనిపక్షంలో టిడిపి ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో ఆందోళనలు చేస్తామని తెలిపారు.

# పెనుబల్లిలో వీధి కుక్కల స్వైర విహారం

పెనుబల్లి రూరల్, మార్చి 18, (ప్రభాతవార్త):

గ్రామంలో ఇటీవల కాలంలో వీధి కుక్కల బెడద ఎక్కువైపోయింది. చిన్న పిల్లలు పాఠశాలలకు వెళ్లాలంటే అనేక ఇబ్బందులకు గురువుతున్నారు. గతంలో ఎన్నో సార్లు వీధి కుక్కలు దాడి చేయడంతో ఖమ్మం ప్రభుత్వం ఆస్పత్రిలో చికిత్స పొందిన సందర్భాలు ఎన్నో వున్నాయి. ద్విచక్రవాహనాలపై వెళ్తున్న వారిని కూడా వెంటపడి తరుముతున్నాయి. ఈ ఏడాదిలోనే ఎక్కువ మంది గాయాలపాలవడంతో చికిత్స కోసం ఆస్పత్రుల వెంట తిరుగుతున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు సర్పంచ్, జెడ్పిటీసి, స్థానిక నాయకులు చొరవ తీసుకొని సమస్య పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## నేటి నుంచి ఏసుక్రీస్తు సువార్త పండుగలు

తల్లాడ, మార్చి 19, (ప్రభాతవార్త)

నేటి నుంచి మూడు రోజుల పాటు జరిగే సృష్టికర్త యేసుక్రీస్తు రాజ్య సువార్త పండుగలు తల్లాడలో ఏర్పాటు చేసినట్లు దైవ సేవకులు ఎం. పరంజ్యోతి, అజయ్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఆర్టిసి బస్టాండ్ పక్కన గల స్థలంలో జరిగే ఈ పండుగలకు మండలంలో వివిధ గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఏసుక్రీస్తు ఆశీర్వాదాలు పొందాలని కోరారు.

# 25న జరిగే బహిరంగసభను జయప్రదం చేయండి

*నేలకొండపల్లి, మార్చి 19 (ప్రభాతవార్త):* మతోన్మాద బిజెపి పార్టీ అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన జనచైతన్య యాత్రలో భాగంగా ఈ నెల 25వ తేదీన నేలకొండపల్లి నందు జరుపతల పెట్టిన బహిరంగసభను జయప్రదం చేయాలని నేలకొండపల్లి పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ళభవన్ నందు పట్టణ సిపిఎం పార్టీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జనచైతన్య యాత్ర వాల్‌పోస్టర్లు, కరపత్రాలను



ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మందడపు మురళీకృష్ణ మాట్లాడుతూ దేశంలో బిజెపి పార్టీ ప్రజల మధ్య మతవిద్వేషాలను రెచ్చగొడుతోందని ఆయన విమర్శించారు. బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రాష్ట్రంలో మతచిచ్చు రగలకుండా ప్రజలను చైతన్యపరుస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గసభ్యుడు పోతినేని సుదర్శనరావు నాయకత్వంలో వస్తున్న జనచైతన్య యాత్రలో ప్రజలు, రైతులు, కూలీలు, ప్రజాస్వామ్యవాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, సిపిఎంశాఖ కార్యదర్శి కూచిపూడి శ్రీదేవి, నాయకులు కూరపాటి అప్పారావు, కేవి చారీ, కే.రామకృష్ణ, వల్లంచెట్ల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



*నేలకొండపల్లి, మార్చి 19 (ప్రభాతవార్త):* రాష్ట్ర ఐటిశాఖ మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలని, తెలంగాణ పబ్లిక్ కమీషన్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం నేలకొండపల్లిలోని పిఎస్సార్ సెంటర్ నందు మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. ఈ సందర్భంగా ఖమ్మం–కోదాడ ప్రధాన రహదారి పై వారు నినాదాలు చేస్తూ రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, మండల కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, భూక్య చిన్ననాయక్, చిట్టా సైదారెడ్డి, ఉన్నం వెంకటేశ్వర్లు, పొట్టపింజర సుధాకర్, నరేష్, చిలకల భూషయ్య, తిరపతయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు పగిడికత్తుల సుదర్శన్, యాతాకుల శ్రీనాథ్ , బాలాజీ, నరేష్, వీరబాబు, వెంకటేష్ , నవీన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

*నేలకొండపల్లి, మార్చి 19 (ప్రభాతవార్త):* 1982 నుంచి 1987 వరకు నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు విజయవంతంగా జరిగింది. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు కల్సి చదువుకున్న పూర్వ విద్యార్థులు అందరూ దాదాపు 35 ఏళ్ళ తర్వాత ఒక్కటిగా కలుసుకోవడంతో వారిలో ఆనందోత్సవాలు వెల్లి విరిసాయి. ఒకరినొకరు పరస్పరం పలకరించు కుంటూ క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు. పాఠశాలలో చదువుకున్నప్పటి చిన్ననాటి మధుర



స్మృతులను వారు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను ఉద్దేశించి అప్పట్లో చదువు నేర్పిన గురువులు మాట్లాడుతూ తాము చదువు చెప్పిన విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగడం హర్షణీయమని చెప్పారు. అలాగే, చదువు నేర్పిన గురువులు ఆర్‌ఎల్‌ఎన్ రాజు, సుధ, లక్ష్మయ్య, భాస్కరరావు, జాన్సీ, పాఠశాల సిబ్బంది దోకుపర్తి నాగేశ్వరరావు, కోటయ్య, రాఘవులు, ప్రస్తుత స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ లక్ష్మీలకు పూర్వ విద్యార్థులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వేల్పుల శ్రీనివాస్, చలువాది సురేష్, స్వామి శ్రీనివాసరావు, వెక్కిరాల శ్రీనివాస్, దేవేందర్, దండ రవీంద్రబాబు, కందికొండ శ్రీనివాసరావు, అరవింద్, వడ్లమూడి వెంకటేశ్వర్లు, అమరనేని కృష్ణ, అనీల్, రమేష్, బ్రహ్మం, హిమబిందు, రోజా, జ్యోత్స్న, రమణ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని సొంత ఇంటి కల నెరవేర్చిన బాల్య మిత్రుడు

*సత్తుపల్లి,మార్చి 19,(ప్రభాతవార్త):* 'స్నేహానికన్నా మిన్నా లోకాన లేదురా' అన్న సామెతను నిజం చేస్తూ బాల్య మిత్రుడికి సొంత ఇల్లు లేదని తెలుసుకొని మిత్రులందరూ కలిసి ఇంటిని నిర్మించి సొంత ఇంటి కళ నెరవేర్చిన బాల్య మిత్రుల సంఘటన సత్తుపల్లి మండలం సత్తెంపేట గ్రామంలో జరిగింది. ఏన్కూరు గురుకుల పాఠశాలలో 1994 బ్యాచ్ బి సెక్షన్‌లో ఒకరైన జల్లిపల్లి రాంబాబు ఆర్థికంగా వెనుకబడి ఉండటం, నేటికి కూడా సొంత ఇల్లు లేకపోవడాన్ని గమనించిన పూర్వ విద్యార్థులు సొంత ఇంటిని నిర్మించి ఇవ్వాలని సంకల్పిం చారు. మిత్రులందరూ వివిధ ప్రాంతాలలో స్థిరపడినప్పటికీ వారు చేయి చేయి కలిపి కొంత నగదును సమకూర్చి ఆస్ బెస్టాస్ రేకులతో సిమెంట్‌బ్రిక్స్‌తో డబుల్ బెడ్‌రూమ్, హాల్, కిచెన్ నిర్మించారు. ఇట్టి నిర్మాణాన్ని స్నేహితులు దగ్గరుండి మరీ నిర్మించి బాల్య స్నేహితుడికి ఇల్లు లేని లోటును భర్తీ చేసి ఇచ్చి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఆదివారం గృహ ప్రవేశం అయిన అనంతరం సొంత కుటుంబ సభ్యులుగా భావించి రాంబాబుకి, ఆయన భార్యకి నూతన వస్త్రాలు అందించారు. దేశ విదేశాల్లో ఉన్న మిత్రులందరి సహకారంతోనే ఇంటి నిర్మాణం



పూర్తి చేసినట్లు బాల్య మిత్రులు కేవి అప్పారావు, కిన్నెర ఆనందరావు, పివి. సుబ్బారావు, ఎ స్. శ్రీనివాసరావు, సిహెచ్. శంకర్, ఎం. నవంత్ కుమార్, ఎస్. కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు, బైక్ ఢీ తల్లి, కొడుకులు మృతి

*ఖమ్మం రూరల్, మార్చి 19, (ప్రభాతవార్త ):*





. ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లు గ్రామం వద్ద ఆర్టీసీ బస్సు, బైక్ ఢీ ఆదివారం ఢీ కొన్నాయి. కూసుమంచి మండలం ముత్యాలగూడెం గ్రామానికి చెందిన పల్లెబోయిన ఉప్పల్‌రాజు, ఆయన తల్లి కాంతమ్మలు ఈ ఘటనలో మృతి చెందారు. ఈ సంఘటన తెలుసుకున్న పోలీస్ వారు హుటాహుటిన చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కామేపల్లిలో ఉరుములు మెరుపులతో భారీ వర్షం

*కామేపల్లి, మార్చి 19 (ప్రభాతవార్త):* కామేపల్లి మండలంలో ఆదివారం ఉదయం ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది.బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి కారణంగా 30 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.వేసవిలో అత్యధికంగా ఇక్కడ వర్షపాతం నమోదు కావడం జరిగింది.వర్షానికి విద్యుత్‌కు సరఫరాకు అంతరాయం కలిగింది.మిర్చి,మొక్కజొన్న,సెనగ పంటలు తడిసిపోవడంతో రైతులకు నష్టం వాటిల్లింది.ప్రభుత్వ నష్టపరిహారం చెల్లించి తమను ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.



## మరమ్మత్తులకు గురైన కామేపల్లి 108 వాహనం

### నిలిచిపోయిన అత్యవసర వైద్య సేవలు

### కొత్త వాహనం కేటాయించాలని డిమాండ్

*కామేపల్లి, మార్చి 19 (ప్రభాతవార్త):* ఏజెన్సీ మండలాలైన కామేపల్లి, కారేపల్లి ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించే 108 వాహనం మరమ్మత్తులకు గురైంది.సుమారు




20రోజుల పాటు మరమ్మత్తుల కారణంగా వాహనం షెడ్‌లోనే ఉండిపోయింది.దీంతో అత్యవసర వైద్య సేవలు నిలిచిపోవడంతో 2మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ఈ విషయమై సంబంధిత అధికారులు, ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని 108 వాహనంకు మరమ్మత్తులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చి అత్యవసర వైద్య సేవలు అందించి తమను ఆదుకోవాలని ఆదివారం వారు డిమాండ్ చేశారు.లేదా రెండు మండలాలకు కామేపల్లి కేంద్రంగా కొత్త వాహనాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు.లేని యెడల ఆందోళన చేస్తామని ప్రజలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్షాల శ్రేణులు హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం: ఏఐసీసీ సభ్యులు జానారెడ్డి

*త్రిపురారం, (ప్రభాతవార్త. మార్చి 19):* కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఏఐసీసీ సభ్యులు, మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. ఆదివారం చెన్నాయిపాలెం గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కొనకంటి లక్ష్మయ్య, శీలం వెంకటేశ్వర్లు వారి కుటుంబ సభ్యులు, పలువురు ఉన్నారు. వారికి పార్టీ కండువాలునకప్పి ఆహ్వా నించారు. అనంతరం జానారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు అండదండలు అని వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని, నియోజకవర్గంలో తన నాయకత్వంలో కాంగ్రెస్



ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప 9 ఏళ్ల టీఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. అభివృద్ధిని కాంక్షించి పార్టీ పటిష్టతకు కృషి చేయడంతో పాటు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నియోజకవర్గంలో వలసల పరంపర కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ధనావత్ భాస్కర్‌నాయక్, ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, అంకతి కృష్ణయ్య, కొనకంచి శ్రీనివాస్, కొనకంచి రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు నూనె చినవీరయ్య ఉన్నారు.